


https://www.sreechakranews.com

# శ్రీచక్ర




SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 264 | కర్నూలు | శనివారం అక్టోబర్ 25 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# కర్నూలు శివారులో ఘోర బస్సు ప్రమాదం

**మంటల్లో కాలి బూడిదయిన బస్సు**
**ప్రమాదంలో 19 నిండు ప్రాణాలు బుగ్గి**
**బైకును ఢీకొని తగులబడ్డ బస్సు**
**ప్రమాదం గుర్తించని డ్రైవర్లు**
**బతికిబయటపడ్డ 22మంది**
**పలువ్వురికి గాయాలు..ఆస్పత్రిలో చికిత్స**





కర్నూలు,అక్టోబర్24(శ్రీచక్ర) : యాటకందని విషాదం..తెల్లవారు జామున ఏం జరిగిందో తెలుసుకునే లోపే 19 నిండుప్రాణాలు బుగ్గిగా మారాయి. నిద్రలోనే ప్రాణాలు హరీమన్నాయి. మంటల్లో బస్సు తగలుబడుతోందన్న విషయం తెలిసే లోపు ప్రాణాలు అనంతవాయువుల్లో కలిశాయి. ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదం నింపింది. మరెందరో ఆశలను బుగ్గి చేసింది. కర్నూలు జిల్లాలో జరగిన ట్రావెల్ బస్సు దుర్ఘటన కనీవినీ ఎరుగని విషాదాన్ని నింపింది. బస్సుకు మంటలు అంటుకుని బూడిదయ్యింది. బస్సులోనే ఈ 19మంది సజీవ దహనం అయ్యారు. తాము ఎక్కిన బస్సే శ్మశానవాటికి అవుతుందని...అందులో తాము సజీవ దహనం అవుతామని ఊహించని ఘటన ఇది. శుక్రవారం తెల్లవారుజాము సుమారు 2-3 గంటల సమయం. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తోంది. తాము వెళ్లాల్సిన చోటుకి సురక్షితంగా చేరుకుంటామనే నమ్మకంతో ప్రయాణికులు అంతా గాఢ నిద్రలో మునిగిపోయారు. ఒక్కసారిగా అనుకోని ప్రమాదం.. బైక్‌ను ఢీకొనడంతో బస్సులో మంటలు చెలరేగాయి. ప్రయాణికులు తేరుకునేలోపే మంటలు వ్యాపించి పొగ కమ్మేసింది. ఏం చేయాలో పాలుపోని స్థితిలో బస్సులోని అద్దాలు పగలగొట్టి కొందరు కిందకు దూకేశారు. మరికొందరు బస్సులోనే అగ్నికి ఆహుతైపోయారు. కర్నూలు శివారు చిన్నటేకూరులో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఈ దారుణమైన ఘటన ఎన్నో కుటుంబాల్లో విషాదం నింపింది. భయానకమైన ఘటనా స్థలి దృశ్యాలు ప్రమాద స్థాయిని కళ్లకు కడుతున్నాయి. కర్నూలు జిల్లాలో ఘోర ప్రమాదం తెలుగు రాష్ట్రాలను ఉలిక్కిపడేలా చేసింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సులో మంటలు చెలరేగాయి.

# కర్నూలు బస్సు దుర్ఘటనపై చంద్రబాబు సీరియస్

**ప్రమాదానికి నిర్లక్ష్యం కారణమైతే చర్యలు తప్పవు**
**అధికారులు, మంత్రులతో వీడియో కాన్ఫరెన్స్**
**బస్సుల ఫిట్‌నెస్, సేఫ్టీపై చర్యలకు ఆదేశం**



అమరావతి,అక్టోబర్24(శ్రీచక్ర) కర్నూలు బస్సు ప్రమాద ఘటన నేపథ్యంలో.. ఇతర రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులు, అధికారులతో సమగ్ర విచారణకు ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మృతుల వివరాలు గుర్తించి కుటుంబాలకు తక్షణ సాయం అందించాలని ఆదేశించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు. ప్రైవేటు బస్సుల ఫిట్‌నెస్, సేఫ్టీ, పర్మిట్ తనిఖీలకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లాల్లో బస్సుల సాంకేతిక తనిఖీలు చేవట్టాలన్నారు. ప్రమాదానికి నిర్లక్ష్యమే కారణమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రమాదానికి గురైన ప్రైవేటు బస్సు రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్, పర్మిట్ వివరాలపై పూర్తి నివేదికను కోరారు. అన్ని జిల్లాల్లో బస్సుల్లో సాంకేతిక తనిఖీలు చేవట్టాలని రవాణా శాఖకు ఆదేశాలు జారీచేశారు. ప్రమాదానికి కారణం.. నిర్లక్ష్యమని తేలితే కఠిన చర్యలు తప్పవని ట్రావెల్స్ బస్సు యాజమాన్యానికి సీఎం హెచ్చరికలు జారీ చేశారు. ప్రజల భద్రతే ప్రభుత్వానికి ప్రాధాన్యత, మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం త్వరితగతిన అందిస్తామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. అధికారులు ఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితి సమీక్షిస్తున్నారని సీఎంకు తెలియజేశారు మంత్రి. అలాగే ప్రమాదానికి గురైన ప్రైవేట్ బస్సు రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్, పర్మిట్ వివరాలపై పూర్తి నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్ర ప్రజల భద్రతపై ఎలాంటి రాజీ ఉండదని సీఎం చంద్రబాబు, మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.

# ప్రమాదంలో మొత్తం 19 మంది మృతి

**మృతుల్లో ఇద్దరు చిన్నారులు**
**క్షతగాత్రులకు మంత్రులు అనిత తదితరుల పరామర్శ**
**మృతుల కుటుంబాలకు 5లక్షలు..క్షతగాత్రుకలు 2లక్షల పరిహారం**
**డీఎన్ఏ పరీక్షల ఆధారంగా ఆనవాళ్లు అప్పగింత**
**డ్రైవర్లు ఇచ్చిన సమాచారం ఆధారంగా దర్యాప్తు**
**వివరాలు వెల్లడించిన హోంమంత్రి అనిత**





కర్నూలు,అక్టోబర్24(శ్రీచక్ర) : బస్సు ప్రమాద ఘటనలో 19 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నట్లు తెలిపారు. మృతుల్లో ఏపీ, తెలంగాణ నుంచి ఆరుగురు చొప్పున, ఒడిశా, బిహార్ నుంచి ఒక్కొక్కరు, తమిళనాడు, కర్ణాటక నుంచి ఇద్దరు చొప్పున ఉన్నారని వెల్లడించారు. మరొకరి మృతదేహం గుర్తించాల్సి ఉంది. కర్నూలు వ్యాస్ ఆడిటోరియంలో మంత్రులు అనిత, రాం ప్రసాద్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. బస్సులో 39 మంది పెద్దవాళ్లు, నలుగురు చిన్నారులతోపాటు గుర్తు తెలియని మరో వ్యక్తి ఉన్నట్లు చెప్పారు. ప్రమాదం నుంచి ఇద్దరు డ్రైవర్లు సహా 27 మంది బయటపడ్డారు. స్వల్ప గాయాలతో ఆస్పత్రుల్లో 12 మంది చికిత్స పొందుతున్నారని వివరించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హోం మంత్రి వెల్లడించారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు చెప్పారు. డ్రైవర్ ఇచ్చిన ప్రాథమిక సమాచారం మేరకు ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీస్తున్నట్లు వెల్లడించారు. ప్రమాదంలో మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా పూర్తిగా కాలిపోయాయన్నారు. చనిపోయిన వ్యక్తుల డీఎన్ఏ ఆధారంగా వారి కుటుంబ సభ్యులకు మృతదేహాలను అందజేస్తామన్నారు. ఈ ప్రమాదంపై 16 బృందాలతో అన్ని కోణాల్లో పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. డీఎన్ఏ పరీక్షల కోసం 10 ప్రత్యేక బృందాలు పని చేస్తాయన్నారు. ప్రమాదానికి కారణాలు అన్వేషించేందుకు మరో 4 బృందాలు, రసాయన విశ్లేషణ కోసం 2 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. మంత్రి రాం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఏపీకి చెందిన మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, క్షతగాత్రులకు రూ.2 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. బస్సు డ్రైవర్లిద్దరూ పోలీసుల అదుపులో ఉన్నట్లు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. రోడ్డుపై పడి ఉన్న బైకును ఢీ కొట్టినట్లు బస్సు డ్రైవర్ చెప్పాడని, అంతకుముందే రోడ్డు ప్రమాదంలో బైక్ పడిపోయి ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. బైకు పైనుంచి బస్సు వెళ్లడంతో మంటలు చెలరేగాయని డ్రైవర్ చెప్పాడు. ప్రమాదానికి గల కారాణాలపై అన్ని కోణాల్లో విచారణ జరుగుతోందని ఎస్పీ వివరించారు. బస్సు ప్రమాదంలో గాయపడిన వారిని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి అనిత, రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి పరామర్శించారు. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న వారిని మంత్రులు పరామర్శించి వారి పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. మంత్రుల వెంట డీజీపీ హరీశ్ గుప్తా, ఎమ్మెల్యేలు గౌరు చరితా రెడ్డి, దస్తగిరి ఉన్నారు.

# జంగిల్ రాజ్‌పై వందేళ్లయినా చర్చిస్తారు

**ఆర్జెడి గత పాలనపై మోడీ ఘాటు వ్యాఖ్యలు**

పాట్నా,అక్టోబర్24(శ్రీచక్ర) : బిహార్‌లో ఆర్జేడీ 'జంగల్ రాజ్' పై మరో వందేళ్లయినా చర్చ జరుగుతూనే ఉంటుందని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాలు తమ దురాగతాలను దాచిపెట్టేందుకు ఎంత ప్రయత్నించినా.. ప్రజలు క్షమించరన్నారు. ప్రతిపక్షాలది 'మహాగఠ్‌బంధన్' కాదని.. 'లఠ్‌బంధన్ అంటే నేరస్థుల కూటమి అని విమర్శించారు. ఆ పార్టీల నేతలంతా బెయిల్‌పై బయట తిరుగుతున్నవారేనని పేర్కొన్నారు. 'మేరా బూత్ సబ్‌సే మజ్‌బూత్: యువ సంవాద్' ఆడియో కాన్ఫరెన్స్‌లో ప్రధాని మోదీ ఈ మేరకు ప్రసంగించారు.బిహార్‌లో ఆర్జేడీ పాలనలో సాగిన అకృత్యాలపై నేటి తరం యువకులకు అవగాహన కల్పించేలా భాజపా (ఃఏఖ) శ్రేణులు చొరవ తీసుకోవాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. దేశంలో ఎన్డీయే సర్కారు నేతృత్వంలో అభివృద్ధి మహాయజ్ఞం జరుగుతోందన్నారు. బిహార్ సైతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. కేంద్రం, రాష్ట్రంలో స్థిరమైన ప్రభుత్వం ఉండటం వల్లే ఇది సాధ్యమైందని చెప్పారు. అందుకే.. స్థానిక యువత సైతం 'వేగంగా దూసుకెళ్తోంది బిహార్.. మరోసారి ఎన్డీయే సర్కార్' అని నినదిస్తున్నట్లు తెలిపారు. ప్రతిపక్ష నేతలకు తమలో తాము ఎలా పోట్లాడాలో, స్వప్రయోజనాలను ఎలా కాపాడుకోవాలో మాత్రమే తెలుసు. బిహార్‌ను ఆటవిక రాజ్యం నుంచి బయటకు తీసుకొచ్చేందుకు, శాంతిభద్రతలను నెలకొల్పేందుకు సీఎం నీతీశ్‌కుమార్, ఎన్డీయే నేతలు ఎంతో కృషి చేశారు. స్థానికంగా మావోయిస్టులను నిర్మూలించే దిశగా ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోంది. రాష్ట్రంలో టెక్నాలజీ, స్టార్టప్ హబ్‌లను సృష్టించాల్సిన అవసరం ఉంది. ఈ ఎన్నికలు రాష్ట్ర చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తాయి. యువత కీలక పాత్ర పోషిస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.



# బస్సు ప్రమాద ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

**మృతుల కుటుంబాలకు 2లక్షలు,**
**క్షతగాత్రులకు 50వేల పరిహారం**

న్యూఢిల్లీ,అక్టోబర్24(శ్రీచక్ర) : కర్నూల్ జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం ఘటనపై రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హైదరాబాద్ టూ బెంగళూరుకు వెళ్తోన్న కావేరీ ట్రావెల్స్ బస్సు చిన్నటేకూరులో బైకును ఢీకొనడంతో మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులు ఉండగా, అందులో బైకర్‌తో పాటు 20 మంది చనిపోయినట్లు సమాచారం. ఘటనలో బస్సు పూర్తిగా దగ్ధమైంది. అయితే, బస్సు ప్రమాదంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా, క్షతగాత్రులకు రూ. 50వేల చొప్పున పరిహారం ప్రకటించారు.




# సీఐఐ సదస్సుకు రండి.. పారిశ్రామికవేత్తలకు లోకేష్ ఆహ్వానం

అమరావతి, అక్టోబర్ 24(శ్రీచక్ర) : రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన ఆరవ రోజుకు చేరుకుంది. రాష్ట్రానికి పెద్ద మొత్తంలో పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా ఆస్ట్రేలియాలో మంత్రి పర్యటన కొనసాగుతోంది. ఇప్పటికే వివిధ సంస్థలు, యూనివర్సిటీ ప్రతినిధులతో లోకేష్ సమావేశమయ్యారు. తాజాగా మెల్‌బోర్న్‌లో నిర్వహించిన సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ రోడ్ షోలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశాఖలో జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సుకు రావాల్సిందిగా పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. ఏపీకి గూగుల్ డేటా సెంటర్ రావడం వెనుక 13 నెలల నిరంతర శ్రమ ఉందని ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు.'మాతో చేతులు కలిపిన తర్వాత మీ ప్రాజెక్ట్ కాదు.. మన ప్రాజెక్ట్' అంటూ పేర్కొన్నారు. ఏపీకి 16 నెలల్లోనే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు ఆరంభం మాత్రమే అని చెప్పుకొచ్చారు. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఏపీ రెండో స్థానంలో ఉందన్నారు. విశాఖపట్నం ఎకనామిక్ కారిడార్ ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకుంటోందని మంత్రి వెల్లడించారు.అంతకు ముందు ఆస్ట్రేడ్ ఎగ్జిక్యూటివ్స్ రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి లోకేష్ పాల్గొని ప్రసంగించారు. 2047 నాటికి గ్లోబల్ ఎకనామిక్ పవర్ హౌస్‌గా ఆంధ్రప్రదేశ్ మారబోతోందని అన్నారు. వి2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ దిశగా వేగంగా అడుగులు వేస్తోందని తెలిపారు. జనవరి నుంచి అమరావతిలో క్వాంటమ్ కంప్యూటర్ సేవలు అందుబాటులోకి రానున్నట్లు మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.



# ప్రమాద ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ దిగ్భ్రాంతి



అమరావతి,అక్టోబర్24((శ్రీచక్ర) కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తీవ్రంగా కలచివేసిందని చెప్పారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సులో శుక్రవారం వేకువజామున మంటలు చెలరేగాయి. బస్సు బైక్‌ను ఢీకొట్టడంతో అగ్నిప్రమాదం జరిగి 19 మంది సజీవ దహనమయ్యారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# సంపాదకీయం

## బంగారం ధరలను నిర్ణయించేదెవరు ?

బంగారం ధరలను ఎవరు నిర్ణయిస్తారు..ఇది అతి పెద్ద ప్రశ్న. సామాన్యుల నుంచి అసామాన్యుల వరకు ఉన్న భేతాళ ప్రశ్న. పెట్టుబడులు పెడుతూ పోతుంటే..అమ్మకాలు పెరిగితే ధరలు తగ్గాలి. కానీ తగ్గడం లేదు. ఇటీవల ఒక్కరోజులో 9వేలు తగ్గిందని తెగ ప్రచారం చేశారు. కానీ ఎంత పెరిగితే 9 వేలు తగ్గిందో చెబితే బాగుండేది. నిజానికి ఇప్పటికే సామాన్యులు వన్ గ్రామ్ గోల్డ్‌పై మోజు పెంచుకున్నారు. గిల్టు నగలకు ప్రాధన్యం పెరిగింది. బంగారంతో పోలిస్తే దీనిని అట్టే గుర్తించలేం. ప్రపంచ వ్యాప్తంగా బంగారం నిల్వలు, పెరుగుదలపై అన్నీ భేతాళ కథలే వినిపిస్తున్నాయి. నిజానికి బంగారం మీద మోజు తగ్గించుకుంటే జీవితాలు బగుపడతాయి. బంగారంపై పెట్టే పెట్టుబడులు ఇతరత్రా రంగాలపై పెడితే మంచిది. బంగారం ధరలు పెరగడం వల్ల మనిషి ప్రాణ్రాలకు విలువ లేకుండా పోతోంది. తులం బంగారం మెడలో వేసుకుని వెళ్లినా పుటుక్కున చంపేసి లాక్కెళుతున్నారు. ఇటీవల వరుసగా జరిగిన ఘటనలు చూస్తుంటే బంగారం ధరలు పెరగడంతో దొంగలు ప్రాణాలు తీయడానికి కూడా వెనకాడడం లేదు. బంగారం, వెండి ఏది ఉన్నా ప్రాణాలమీదకు రావడం ఖాయం. బంగారం, వెండి ధరలు ఇలా అనూహ్యంగా పెరుగుతూ పోతుంటే సామాన్యులు ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టక తప్పడం లేదు. బంగారానికి వన్ గ్రామ్ గోల్డ్ ఆర్నమెంట్లు వచ్చినట్లే ..వెండిలో జర్మన్ సిల్వర్ అందుబాటులోకి వచ్చింది. ఇది కూడా ఎవరు గుర్తించలేరు. అచ్చు వెండిలాగే ఉంటుంది. ఇప్పుడు పెళ్లిళ్ల పేరంటాల్లో జర్మన్ సిల్వర్ తళుక్కుముంటోంది. ఫోటో గ్రఫీ కోసం వన్ గ్రామ్ గోల్డ్ నగలు మెరిసి పోతున్నాయి. ప్రజలు తమవల్ల కానప్పుడు వ్యామోహం తగ్గించుకుంటా రనడానికి ఈ రెండు లోహాల వాడకాన్ని గుర్తించవచ్చు. అయితే భారతదేశంలో బంగారం ధరలు గతంలో ఎప్పుడూ లేనంతగా మరొకసారి చరిత్ర సృష్టిస్తున్నాయి. ఆగస్టు నుండి బంగారం ధరలు ప్రతివారం మూడు నుండి నాలుగుసార్లు కొత్త రికార్డులు సృష్టిస్తూ, ఆకాశాన్నంటుతున్నాయి. వరుసగా ధరల పెరుగుదలతో బంగారం ధరలు ఆల్‌టైమ్ హైని తాకాయి. అంతర్జాతీయంగా పెరుగుతున్న జియోపాలిటికల్ ఉద్రిక్తతలు, అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం ప్రభావం, అలాగే అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ పెట్టుబడి దారుల నమ్మకంపై దెబ్బతీస్తున్నాయి. ఈ నేపథ్యంలో బంగారం, వెండి ధరల కదలికలపై అందరి చూపు పడింది. భారతదేశంలో బంగారం ధరల నిరంతర పెరుగుదల అంతర్జాతీయ మార్కెట్‌లోనూ గోల్డ్ రేట్ల పెరుగుదలతో సమాంతరంగా కొనసాగుతోంది. పెట్టుబడిదారులు భద్రతా ద్రవ్యంగా బంగారాన్ని ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. దీపావళి వారంలో రికార్డు స్థాయిలను తాకిన తర్వాత, అక్టోబర్ 24న భారతదేశంలో బంగారం మరియు వెండి ధరలు కొంత తగ్గాయి. అంతర్జాతీయ మార్కెట్లలో లాభాల బుకింగ్,డాలర్ బలపడటం వల్ల ధరల్లో స్వల్ప సవరణ కనిపించింది. బంగారం మరియు వెండి ధరలు పరిశీలిస్తే తాజాగా 24 క్యారెట్ బంగారం గ్రాముకు 12,507, 22 క్యారెట్ బంగారం గ్రాముకు 11,464, 18 క్యారెట్ బంగారం గ్రాముకు 9,380 గా ఉంది. వెండి కిలో ధర 1.59 లక్షలుగా నమోదైంది. దీపావళి ర్యాలీ తర్వాత ఇది మార్కెట్ సాధారణ సవరణగా పరిగణించబడుతోంది. మొత్తంగా బంగారం ధరల పెరుగుదల ఇప్పుడు కొందరికి ఆనందంగానూ ఉంది. తరతరాలుగా ఇంట్లో మూలుగుతున్న బంగారం ఉన్న వాళ్లకు ఇదో ఆస్తిగా నిలుస్తోంది. తులం బంగారంపై బ్యాంకులు కూడా 70 నుంచి 80 వేల వరకు రుణాలను ఇస్తున్నాయి. సామాన్యులకు దూరమవుతున్న బంగారం సంపన్నులకు చేరువవుతోందని చెప్పలేం. ఇప్పుడు కనీవినీ ఎరుగని రీతిలో పసిడి ధరలు రికార్డుల్ని తిరగ రాస్తోంది. దేశీయ మార్కెట్లో బంగారం ధర చుక్కలు తాకుతోంది. అంతర్జాతీయ పరిణామాలు,పండగ, పెళ్లిళ్ల సీజన్ కలిసొచ్చి పసిడి దూసుకెళ్తోంది. బుధవారం నాడు హైదరాబాద్లో రూ.1.30 లక్షలు దాటింది. మంగళవారం ఒక్కరోజే తులం రేటు దాదాపు రూ.3వేలు ఎగబాకింది. ఫలితంగా తులం బంగారం రూ.1.30 లక్షలు దాటి సరికొత్త రికార్డు సృష్టించింది. ప్రస్తుత పరిస్థితుల్లో బంగారం మీద పెట్టే పెట్టుబడులకు మంచి భద్రత ఉందన్న మాట ఎవరూ కాదనలేరు. అలాగని బంగారం పెరుగుతుందో పెరగదో, ఒక వేళ తగ్గుతుందా, ఎలాంటి పరిస్థితుల్లో తగ్గుతుంది, ఎప్పుడు జాగ్రత్త పడాలి, ఎలా జాగ్రత్త పడాలన్న అంశాలపై పూర్తి అంచనా, విశ్లేషణలు అవసరం. ఎందుకంటే ఒక్కోసారి మనం కొన్న ధరలు అలాగే ఉంటాయని అనుకోవడానికి లేదు. ఏ క్షణమైనా ఢమాల్ మని అనవచ్చు. అప్పుడే బంగారం లాంటి నిర్ణయాలు తీసుకోవచ్చు. వీటిపై ఎవరూ ఏమీ చెప్పలేకపోతున్నారు. బంగారం ధర పెరుగుతుందనో, తగ్గుతుందనో ఊహించడమంటే అదొక లాటరీగానే భావించాలి. మార్కెట్ విశ్లేషకుల అంచనా కూడా ఇదే. కొందరైతే సోషల్ మీడియాలో వస్తున్న కొన్ని విశ్లేషణలు గమనిస్తే కిలో బంగారం ఖరీదు బాగా తగ్గుతుందంటున్నారు. కనుక అంతవరకు ఆగితేమంచిదని విశ్లేషిస్తున్నారు. ఒకవేళ తగ్గితే ఆడవారికి ఊరటే. మరో పక్కన ఆకాశం పైకెగురుతున్న ధర నేలచూపులు చూసే అవకాశమే ఉందని, అంతర్జాతీయ స్థాయిలో మార్పులు వస్తే తగ్గడం ఖాయమంటున్నారు. ప్రధానంగా దుబాయ్ వంటి అరబ్ దేశాలలో, భారతదేశంలో మహిళలు బంగారాన్ని ఆభరణాలుగా చేయించుకుని ధరించేందుకు మోజు పడతారు. అలా బంగారాన్ని దాచుకున్న వాళ్ళకి ఇప్పుడు అనూహ్యంగా ధనం వచ్చి చేరినట్లే. ఎందుకంటే కాస్త బంగారం ఉన్నా ప్రత్యామ్నాయ పెట్టుబడులకు ఉపయోగపడుతున్నాయి. వాటిపై బ్యాంకు అమెరికా షట్‌డౌన్ ఎత్తివేతపై అనిశ్చితి, యూఎస్ చైనా వాణిజ్య ఉద్రిక్తతలు వంటి పరిణామాలతో బంగారంలో పెట్టుబ డులకు మదుపర్లు మొగ్గు చూపుతున్నారు. ఈ క్రమం లోనే గోల్డ్ వెండికి గిరాకీ విపరీతంగా ఉంటోందని విశ్లేషణలు వస్తున్నాయి.

## శ్రీసిటీలో 'నిట్టన్ ఇండియా' అదనపు ఉత్పత్తి కేంద్రం ప్రారంభం





శ్రీసిటీ,అక్టోబర్ 24(శ్రీచక్ర): శ్రీసిటీలోని జపాన్‌కు చెందిన నిట్టన్ వాల్వ్‌కంపెనీ లిమిటెడ్ అనుబంధ సంస్థ నిట్టన్ ఇండియా టెక్ (నిట్) పరిశ్రమ అదనపు ఉత్పత్తి కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. హ్యుందాయ్, హోండా, టయోటా, అశోక్ లేలాండ్, రాయల్ ఎన్ఫీల్డ్, యమహా, వంటి ప్రముఖ ఆటోమొబైల్ సంస్థలకు వాల్వ్‌లు సరఫరా చేస్తున్న నిట్టన్ ఇండియా,ఈ విస్తరణతో వార్షిక ఉత్పత్తి సామర్థ్యాన్ని 12 మిలియన్ నుండి 24 మిలియన్ ఇంజిన్ వాల్వ్‌లకు పెంచింది.ఈ సందర్భంగా నిట్టన్ ఇండియా టెక్ మేనేజింగ్ డైరెక్టర్ యంగ్ ఓ కో మాట్లాడుతూ, నిట్టన్ కంపెనీలో 2018 అక్టోబర్ లో ప్రారంభమైన తన ప్రయాణాన్ని, లక్ష్యాన్ని గుర్తు చేసుకుంటూ, సంస్థ అభివృద్ధిలో ఇదొక మైలురాయి అని వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింత విస్తరించే దిశగా ముందుకు సాగుతాం అన్నారు.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన హ్యుందాయ్ మోటార్స్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ సుందర్ మాట్లాడుతూ, నిట్టాన్ బృందానికి అభినందనలు తెలిపారు.నిట్టన్ నాణ్యమైన ఉత్పత్తులు తమ సంస్థ హ్యుందాయ్ విజయంలోనూ కీలక భాగస్వామిగా మారిందని కితాబిచ్చారు.ఈ విస్తరణ భారతదేశంలో తమ సంస్థ ప్రాధాన్యాన్ని ప్రతిబింబిస్తుందని జపాన్ నిట్టన్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ లీ తై హ్వాన్ పేర్కొన్నారు.తమ బృందం కృషి, మార్కెట్‌లో పెరుగుతున్న డిమాండ్‌కు ఇది నిదర్శనం అన్నారు.నిట్టన్ టీమ్‌ను అభినందించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డా. రవీంద్ర సన్నారెడ్డి , 2014లో శ్రీ సిటీలో ఏర్పాటైన నిట్టన్ కంపెనీ, నాణ్యత ప్రమాణాలకు పెద్దపీట వేస్తూ బలమైన ముద్రను చాటుకుందని తన ప్రకటనలో పేర్కొన్నారు.ఈ విస్తరణ ప్రపంచ స్థాయిలో కంపెనీ ప్రతిష్ఠను మరింత పెంచుతుందన్నారు.వేడుకగా సాగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో నిట్టన్ గ్రూప్ ప్రముఖులు టెరుఆకి ఆండో, యుమికో షిండో, చో సియంగ్ హ్యన్, రో యూన్ హో తదితరులు పాల్గొన్నారు.కాగా, నూతన ప్లాంట్ సుమారు 7 ఎకరాల్లో 7,350 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేశారు. సంస్థ మొత్తం పెట్టుబడి ?257 కోట్లకు పెరిగింది. ఉద్యోగుల సంఖ్య 270 నుంచి 370కి పెరిగి, స్థానిక ఉపాధి అవకాశాలను పెంపొందించింది.

## ఎల్ఆర్‌యస్ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి: నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్





కర్నూలు, అక్టోబర్ 24 (శ్రీచక్ర): నగర పరిధిలోని అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణ (ఎల్ఆర్‌యస్) పథకానికి సంబంధించి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పట్టణ ప్రణాళిక విభాగ అధికారులు, ప్లానింగ్ సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. అంతకుముందు "ఓపెన్ ఫోరం" కార్యక్రమంలో ప్రజల నుండి పలు ఫిర్యాదులను స్వీకరించి, సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఎల్ఆర్‌యస్ పథకం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ముగిసినందున, వచ్చిన 1,800 దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించాలని సూచించారు. అక్రమ నిర్మాణాలపై తీసుకున్న చర్యల వివరాలతో సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, డిసిసి వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ సూపరింటెండెంట్ సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

## రహదారి ప్రమాదాలపై సమీక్ష



తిరుపతి, అక్టోబర్ 23(శ్రీచక్ర): తిరుపతి రవాణాశాఖ అధికారి కార్యాలయంలో మోటార్ వాహనాల తనిఖీ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ మాట్లాడుతూ ఈ సంవత్సరం జనవరి నుండి ఇప్పటివరకు కాంట్రాక్ట్ క్యారేజీ బస్సులపై 565 కేసులు నమోదు చేసి రూపాయలు 42,95,331 అపరాధ రుసుము మరియు పన్నుల రూపంలో వసూలు చేయడం జరిగింది.పన్ను చెల్లించని వాహనాలపై పర్మిట్ లేకుండా,సరుకు రవాణా చేస్తున్న వాహనాలపైఎక్కువ కేసులు నమోదు చేయడంజరిగింది.ఈసమావేశంలో రాష్ట్రంలో కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద జరిగిన బస్సు ప్రమాదంపై సమీక్ష నిర్వహించారు.అధికారుల్ని సందర్భంగా నిర్దేశిస్తూ వాహన తనిఖీల్లో భాగంగా మరింత జాగ్రత్తగా అగ్నిమాపక నియంత్రణ పరికరము మరియు అత్యవసర ద్వారము మోటార్ వాహనాల నియమ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయో లేదో తనిఖీ నిర్వహించాలనిచెప్పారు.ప్రయాణికులు వేగంగా వాహనం నడుపుతున్న డ్రైవర్ల పట్ల మరియు మద్యం సేవించి వాహనం నడుపుతున్న డ్రైవర్ల వ్యవహార శైలిపై అప్రమత్తంగా ఉండాలని,అలాంటి వారిపై తక్షణమే రవాణా శాఖ అధికారులకు మరియు పోలీసు అధికారులకు ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ సమావేశంలో జిల్లా మోటార్ వాహన తనిఖీ అధికారులు వనం వెంకట సుబ్రహ్మణ్యం, దామోదర్ నాయుడు,మోహన్ కుమార్ ఆంజనేయ ప్రసాద్,వెంకటరమణ నాయక్,స్వర్ణలత పాల్గొన్నారు.

## నకిలీ మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు. ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ తో నకిలీ మద్యానికి చెక్. మంత్రి వాసంశెట్టి సుభాష్



రామచంద్రపురం, అక్టోబర్ 24( శ్రీచక్ర)మద్యం షాపుల్లో నకిలీ మద్యాన్ని విక్రయిస్తే ఏమాత్రం ఉపేక్షించేది లేదని, కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన మద్యాన్ని సరఫరా చేస్తోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పష్టం చేశారు. శుక్రవారం సాయంత్రం ఆయన రామచంద్రపురంలో బస్టాండ్ సమీపంలోని ఆర్‌ఆర్ వైన్ షాప్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రత్యేక మద్యం విధానాన్ని తీసుకువచ్చి, నాణ్యమైన మద్యాన్ని అందుబాటులోకి తెచ్చిందన్నారు. ముఖ్యంగా, అక్రమ మద్యం అమ్మకాలను అరికట్టేందుకు, నాణ్యతను తెలుసుకునేందుకు ప్రభుత్వం 'ఏపీ ఎక్సైజ్ సురక్షయాప్'ను రూపొందించిందని తెలిపారు.మద్యాన్ని కొనుగోలు చేసే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా బాటిల్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను ఈ యాప్ ద్వారా స్కాన్ చేసి, తాము కొనుగోలు చేసేది నకిలీ మద్యమా లేక నాణ్యమైనదా అన్న విషయాన్ని తెలుసుకోవచ్చని మంత్రి వివరించారు. ఈ యాప్ వినియోగంపై ప్రతి గ్రామంలోనూ ప్రజలకు విధిగా అవగాహన కల్పించాలని ఆయన పిలుపునిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వం 'జే బ్రాండ్స్' మద్యం పాలసీతో ఇష్టానుసారంగా నాసిరకం మద్యం అమ్మకాలు చేసి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడిందని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా, ఎక్కడా డిజిటల్ చెల్లింపులు చేయకుండా, కేవలం నగదు (క్యాష్) రూపంలో మాత్రమే అమ్మకాలు చేసి, ఆ సొమ్మంతా తమ జేబుల్లోకి వేసుకున్నారని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం సరఫరా చేస్తున్న నాణ్యమైన మద్యం వివరాలన్నీ 'ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్'లో ఉంటాయని, మద్యం ఎక్కడ తయారైంది, ఎప్పుడు తయారైంది, ఏ కంపెనీకి చెందినది, ఎంత ధర వంటి అన్ని వివరాలు తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. తమ ప్రభుత్వం నకిలీ మద్యం తయారీ ఎక్కడా జరగకుండా, అందులో భాగంగానే క్యూఆర్ కోడ్‌తో కూడిన యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందని, అలాగే ప్లే స్టోర్ లో కూడా యాప్ను డౌన్లోడ్ చేసుకుని తెలుసుకోవచ్చునని మంత్రి వివరించారు. మంత్రి సుభాష్ వెంట ఎక్సైజ్ సీఐ పి శ్రీనివాస్, ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు బస్సు ప్రమాద ఘటన బాధాకరం

<u>భాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలి</u>

<u>డా. కొప్పుల విజయ్ కుమార్ - డా. జూపల్లి తిరుమల రావు ఆవేదన</u>



కడప, అక్టోబర్ 24 (శ్రీచక్ర): కర్నూలు జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున 3:30 గంటలకు హైదరాబాద్ నుండి బయలుదేరిన ప్రైవేట్ బస్సు కర్నూలు సమీపంలోని చిన్న టెకూరు వద్ద జరిగిన ప్రమాదం చాలా బాధాకరం అని సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్, సౌత్ ఇండియా చైర్మన్ డా. జూపల్లి తిరుమల రావు పేర్కొన్నారు. శుక్రవారం వారు తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఫిట్నెస్ లేని బస్సులు, బాధ్యత లేని డ్రైవర్లు ఉన్నంతవరకు ఇలాంటి ప్రమాదాలు జరుగుతుంటాయాని అన్నారు. ఇప్పటివరకు 100 కు పైగా పెండింగ్ చలాన్లు ఉన్న అలాంటి బస్సును సీజ్ చేయకుండా నిర్లక్ష్యంగా ఉన్న అధికారులు, ఫిట్నెస్ సరిగ్గా లేని బస్సుకు ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇచ్చిన అధికారులపైన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ట్రావెల్స్ వాహనాల పైన అధికారులు గట్టి నిఘా ఉంచాలన్నారు. అనుమానం ఉన్న వాహనాలని తనిఖీ చేసి ఎక్కువ పెండింగ్ చలాన్లు ఉన్న వాహనాలను సీజ్ చేయడం, ఫిట్నెస్ లేని వాహనాలకు అనుమతి పత్రాలు ఇవ్వకుండా ఉన్నప్పుడు కొంతవరకు ప్రమాధాలు అరికట్టవచ్చు అన్నారు. ప్రస్తుతం మృతి చెందిన భాదిత కుటుంబాలకు నష్ట పరిహారం కట్టించి వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. నిర్లక్ష్య ధోరణి గల డ్రైవర్లను పెట్టుకున్నందుకు వాహన యాజమాన్యం పైన కూడా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే ఎన్నో కుటుంబాలు రోడ్డున పడతాయాని అన్నారు.

## శ్రీకాళహస్తి దేవస్థానం ధర్మకర్తల సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన కోలా విశాలాక్షి



శ్రీకాళహస్తి,అక్టోబర్ 24(శ్రీచక్ర): శ్రీకాళహస్తి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ సతీమణి కోలా విశాలాక్షి, శ్రీ గురు దక్షిణామూర్తి స్వామి సన్నిధిలో శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో, ఆలయ ఈఓ బాపిరెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా కోలా విశాలాక్షి మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరు గాంచిన శ్రీ జ్ఞానప్రసూనాంబ దేవి సమేత వాయు లింగేశ్వర స్వామి సేవ చేసే అవకాశం లభించినందుకు చాలా సంతోషంగా ఉందని, అదే విధంగా ఆలయ అభివృద్ధి కోసం నా వంతు కృషి చేస్తానని తెలియజేశారు.తనకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి,భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కి,రాష్ట్ర సంఘటన మంత్రి నూకల మధుకర్ కి,శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు.తోటి పాలకమండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు,ఎన్డీఏ కూటమి నాయకులు,కోలా ఆనంద్ అభిమానులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే,పలువురు రాజకీయ నాయకులును కలిసిన మీజూరు. చంద్ర ప్రకాష్

కోట అక్టోబర్ 24(శ్రీ చక్ర)గూడూరు సిమెంట్ దుకాణ ప్రారంభోత్సవంలో గూడూరు నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ గారి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత ప్రముఖ వ్యాపారవేత్త కొండేపాటి గంగా ప్రసాద్, ఎమ్మెల్సీ బల్లి. చక్రవర్తి,సూళ్లూరుపేట శాసన సభ్యులు,నెలవల విజయశ్రీ నినల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.



## బస్సు ప్రమాద ఘటన తీవ్రగ్భ్రాంతికి గురిచేసింది

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి**



డోన్, అక్టోబర్ 24 (శ్రీచక్ర): హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ కి చెందిన బస్సు నిన్న అర్ధరాత్రి మూడు గంటల సమయంలో ఉమ్మడి కర్నూలు జిల్లా, చిన్నటేకూరు వద్ద బైకును ఢీకొని అగ్ని ప్రమాదానికి గురైన సంఘటనలో 20 మంది మరణించడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి అన్నారు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాని. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు అధికార యంత్రంగం త్వరగా స్పందించి గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందిస్తుందని. మృతుల కుటుంబాలకు మరియు ప్రమాదం జరిగిన బాధితులకు సత్వర సహాయ అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ ప్రమాద ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా మా ప్రభుత్వం చర్యలు చేపట్టనుందని అన్నారు.

## బస్ దుర్ఘటన బాధాకరం మృతులకు సానుభూతి :డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి




డోన్, అక్టోబర్ 24 (శ్రీచక్ర): కర్నూలు జిల్లాలో జరిగిన భయానక బస్సు ప్రమాదంపై డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డిగాఢమైనగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, మృతుల కుటుంబ సభ్యులకు తన హృదయపూర్వక సానుభూతిని తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. అదేవిధంగా, ప్రమాదంలో మృతులైన మరియు గాయపడిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించి, వారికి అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని తెలిపారు. ఇటువంటి విషాద ఘటనలు మళ్లీ జరగకుండా రవాణా శాఖ అధికారులు తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రజల ప్రాణాలు అత్యంత విలువైనవని గుర్తుచేస్తూ, భద్రతా ప్రమాణాల్లో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకూడదని కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు.

## మృతుల కుటుంబాలకు వెంటనే పరిహారం అందించాలి
## బస్ ప్రమాద స్థలాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని



కల్లూరు, అక్టోబర్ 24 (శ్రీచక్ర): కల్లూరు మండలం చిన్నటేకూరు వద్ద ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటనా స్థలాన్ని వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, కర్నూల్ నగర మేయర్ బి వై రామయ్య పరిశీలించారు. శుక్రవారం ఉలిందకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్నటేకూరు నాయకల్లు పై ఓవర్ మధ్య హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న కావేరి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో 40 మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. తెల్లవారుజామున బైక్ ను డి కొనడంతో బస్సు నుండి ఇందనం లీక్ కావడంతో ప్రమాదం జరిగింది.. విషయం తెలుసుకున్న కాటసాని రాంభూపాల్ రెడ్డి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు.



# ఘోర బస్సు ప్రమాదం

**19 మంది సజీవ దహనం**

**ప్రాణాలతో బయటపడిన 27 మంది**

**కర్నూలు వద్ద కావేరి ట్రావెల్స్ బస్సు దగ్ధం**

**బైక్ ఢీకొట్టడంతో చెలరేగిన భారీ మంటలు**













కర్నూలు, అక్టోబర్ 24 (శ్రీచక్ర): హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళు_న్న కావేరి ట్రావెల్స్‌కు చెందిన ప్రైవేట్ బస్సు దగ్ధమైన ఘటన అందరిలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ దుర్ఘటనలో 19 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. మరో 27 మందిలో 12 మంది తీవ్రంగా గాయపడ్డారు. శుక్రవారం తెల్లవారుజామున కర్నూలు జిల్లా కల్లూరు మండలం చిన్నటేకూరు వద్ద వేగంగా వస్తున్న బస్సును ఓ బైక్ ఢీకొట్టింది. దీంతోకర్నూలు ప్రజానగర్ కు చెందిన రవిశంకర్ (20) అనే యువకుడు అనే బైక్ బస్సు ముందు భాగంలో చిక్కుకుపోయి ఒక్కసారిగా భారీగా మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 43 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. నిమిషాల వ్యవధిలోనే మంటలు బస్సు మొత్తానికి వ్యాపించడంతో లోపల ఉన్న ప్రయాణికులు బయటకు రాలేకపోయారు. ఈ బస్సులో హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల నుంచి ప్రయాణికులు ఎక్కారు. కూకట్‌పల్లి నుంచి ఏడుగురు ఎక్కగా, వారిలో హర్ష, రామిరెడ్డి, సూర్య ప్రాణాలతో బయటపడ్డారు. ధాత్రి, చందన, మంగా, అమృత్ కుమార్ , సూరారం నుంచి ఎక్కిన గుణ సాయి క్షేమంగా ఉన్నారు. బహదూర్‌పల్లిలో బస్సు ఎక్కిన సుబ్రహ్మణ్యం సురక్షితంగా బయటపడగా, అదే ప్రాంతానికి చెందిన ప్రశాంత్, గండిమైసమ్మ చౌరస్తా వద్ద ఎక్కిన సత్యనారాయణ, చింతల్‌లో ఎక్కిన వేణు గుండాల ఎక్కారు. ×సంఘటన స్థలానికి చేరుకున్న అధికారులు, నేతలు బస్ ప్రమాద స్థలానికి రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత, రవాణా శాఖ మంత్రి రామ ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, కర్నూలు జిల్లా కలెక్టర్ డా. సిరి, కర్నూలు రేంజ్ డి ఐ జి కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, మునిస్పల్ కార్పొరేషన్ కమిషనర్ విశ్వనాథం, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి తదితరులు చేసుకొని సహాయక చర్యలు చేపట్టారు. అంతరం కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

## మోక్ష ప్రాప్తికై బోధించబడిన గ్రంథం భాగవతం

**డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే**

**గోపూజతో ఘనంగా ముగిసిన ధార్మిక కార్యక్రమాలు**






జూపాడుబంగ్లా, అక్టోబరు 24 (శ్రీచక్ర): మోక్షప్రాప్తికై అవతరించిన గ్రంథమే భాగవతం అని, భాగవతాన్ని స్మరించడం, పటించడం, శ్రవణం చేయడం మోక్ష ప్రాప్తికి హేతువులని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో జూపాడుబంగ్లా మండలం, తూడిచెర్ల గ్రామంలోని శ్రీ రామాలయం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. మూడు రోజులు శ్రీమద్రామాయణం మహాభారతం, భగవద్గీతలపై జయదేవానంద స్వామి చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలవించాయి. వేదపండితులు వడ్డమాని వేంకట నాగశర్మ, వేంకట శ్రీనివాస కుమార శర్మ ఆధ్వర్యంలో భక్తులందరితో సామూహిక కుంకుమార్చన మరియు గోపూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గండు బాల మద్దిలేటి, ఎంపిటిసి సభ్యులు దొడ్డా నాగమణి సుధాకర్, ఆలయ కమిటీ అధ్యక్షులు బి. పద్మనాభయ్య, శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం ధర్మకర్త ఎ. రమణయ్య శెట్టి, ఎన్ రాముడు, ఎ.సత్యనారాయణ శ్రేష్టి,తి.తి.దే. ధర్మ ప్రచారం మండలి సభ్యులు పి. రామచంద్రుడు, ఎ. శివశంకర రెడ్డి, కుమ్మరి మధు, గండు బాలకృష్ణ, ఎ.నాగేంద్ర గౌడ్, డి.చిన్న నరసింహులు, శ్రీ సీతారామాంజనేయ స్వామి భజన బృందం, శ్రీ వేణుగోపాల స్వామి భజన బృందం, శ్రీ వేణుగోపాల స్వామి సేవా బృందం, శ్రీ రామాలయం కమిటీ సభ్యులతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వచ్చిన భక్తులందరికీ పారిశ్రామికవేత్త బి. పద్మనాభయ్య ఆధ్వర్యంలో మహా ప్రసాదాన్ని అందించారు.

## బస్సు ప్రమాద సంఘటన స్థలాన్ని పరిశీలించిన న్యాయమూర్తి





కర్నూలు లీగల్, అక్టోబర్ 24 (శ్రీచక్ర): కల్లూరు మండలంలోని ఉలిందకొండ గ్రామం సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన బస్సు యాక్సిడెంట్ సంఘటన స్థలాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బి.లీలా వెంకట శేషాద్రి శుక్రవారం పరిశీలించారు. బస్సు ప్రమాదంలో గాయపడ్డ బాధితులను వారి బంధువులను పరామర్శించారు. వారికి ఏమైనా న్యాయం కావాలంటే కర్నూలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారికి ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం సహాయచర్యలపై పోలీసు అధికారులతో మరియు రెవెన్యూ అధికారుల మాట్లడారు.

## అన్న క్యాంటీన్లను పకడ్బందీగా నిర్వహించాలి
## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



కర్నూలు, అక్టోబర్ 24 (శ్రీచక్ర): నగరంలోని అన్న క్యాంటీన్లను పకడ్బందీగా నిర్వహించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. క్యాంటీన్‌లో భోజన నాణ్యత, పరిశుభ్రత, బరువు, తదితర అంశాలను సమీక్షించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందేలా చూడాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. అన్న క్యాంటీన్లపై ఫిర్యాదులను రానియొద్దని, ప్రజలు సంతృప్తి చెందే విధంగా సేవలు అందించాలని సూచించారు. పర్యవేక్షక నోడల్ అధికారులు, నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. అనంతరం కమిషనర్ గాయత్రీ ఎస్టేట్ కూడలి వద్ద కుదింపునకు ప్రతిపాదనలు ఉన్న ప్రాంతాన్ని పరిశీలించారు. రహదారి విస్తరణ, ట్రాఫిక్ సౌకర్యం, భద్రతా అంశాలపై అధికారులు చర్చించారు. కుదింపు ప్రక్రియలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈ మనోహర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బంగారు పేటలో స్పెషల్ ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించిన న్యాయమూర్తి

కర్నూలు లీగల్, అక్టోబర్ 24(శ్రీ చక్ర ): నగరంలోని ఆధార్ కార్డు లేని అనాధ పిల్లల కోసం బంగారు పేటలో స్పెషల్ ఆధార్ కేంద్రాన్ని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ సాథి కమిటీ ద్వారా గుర్తించిన అనాధ పిల్లలకు ఈ సెంటర్ ద్వారా ఆధార్ కార్డులు ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యా వైద్యం, ప్రభుత్వం పథకాల లబ్ధి పొందుటకు కొరకు తల్లిదండ్రులు లేని అనాధలను ఈ స్పెషల్ డ్రైవ్ లో గుర్తించారని తెలిపారు. వీరందరికీ మొదట మున్సిపల్ మరియు రెవెన్యూ అధికారుల సహాయంతో జనన ధ్రువీకరణ పత్రాలు ఇప్పించడం జరిగిందని తర్వాత వీరికి ఈ స్పెషల్ ఆధార సెంటర్లో ఆధార్ కార్డులు ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు మరియు బచ్పన్ బచావో ఆందోళన్ చైల్డ్ రైట్స్ ఎన్జీవో మౌనిక, అంగన్వాడి వర్కర్లు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## తప్పిపోయిన బాలుని కుటుంబ సభ్యులకు అప్పజెప్పిన పోలీసులు



మార్కాపురం అక్టోబర్ 24 శ్రీ చక్రమార్కాపురం అనంతపురం జిల్లా, రాప్తాడు మండలం కక్కలపల్లి గ్రామం నుండి తప్పిపోయి బాలుడు పేట. కుమార్ తండ్రి రామకృష్ణ, వయసు 15 సంవత్సరాలు అబ్బాయి నీ 24 10 2025 తేదీ న ఉదయం 3 గంటల సమయంలో మార్కాపూర్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్ రజాక్ కు కనిపించక బాలుని.తీసుకొని వచ్చి పోలీస్ స్టేషన్ లో అప్పగించగా కుమార్ తల్లి గారైన పేట.లక్ష్మీదేవి ఈరోజు 24102025తేదీనసాయంత్రం6 గంటల కు రాగా లక్ష్మీదేవి రెండవ కుమారుడు కుమార్ నీ ఆమెకి అప్పజెప్పిన అటన ఎస్ఐ సైదుబాబు కు కృతజ్ఞతలు తెలియజేసిన తల్లి లక్ష్మీదేవి

## మోడరన్ హ్యూమానిటీ క్లబ్ 11వ యూనిట్ చైర్మన్ గా మినర్వా రమేష్



రామచంద్రపురం, అక్టోబర్ 24( శ్రీచక్ర) రామచంద్రపురం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు యూనివర్సల్ సింగిల్ ఫ్యామిలీ భావనతో త్వరలో ప్రారంభించనున్న మోడరన్ హ్యూమానిటీ క్లబ్ ఆవిష్కరణలో భాగంగా శుక్రవారం మినర్వా విద్యాసంస్థల అధినేత రమేష్ ని ప్రత్తిపాడులో మర్యాదపూర్వకంగా కలిసారు.మోడరన్ హ్యూమానిటీ క్లబ్ యూనిట్ చైర్మన్ గా ఆయనను జి. వి. రావు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మోడరన్ హ్యూమానిటీ క్లబ్ విధివిధానాలు జి. వి. రావు,రమేష్ కి సవివరంగా తెలియజేశారు. ఈ ప్రతిపాదన పట్ల రమేష్ సానుకూలంగా స్పందించినట్లు జి. వి. రావు ఈసందర్భంగా పేర్కొన్నారు.అలాగే రమేష్ ఆధ్వర్యంలో 30 మంది కూడా సభ్యత్వం తీసుకొనడానికి కార్యచరణ రూపొందించినట్లు జి.వి.రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని దశలవారీగా మరింత విస్తృతం చేసేలా ప్రణాళిక రూపొందించినట్లు జి. వి. రావు తెలియజేసారు. మోడ్రన్ విద్యాసంస్థలఉద్యోగులుమోడ్రన్విద్యాసంస్థలఉద్యోగులు, శ్రేయోభిలాషులు, పూర్వ ప్రస్తుత విద్యార్థులు, శ్రేయోభిలాషులు మోడరన్ హ్యూమానిటీ క్లబ్ నందు భాగస్వామ్యులుగా చేరతారని జి. వి. రావు పేర్కొన్నారు.

### బీ కే పల్లి పురుగు మందు తాగి యువకుడు దుర్మరణం. పురుగు మందు తాగి ఆత్మహత్య ప్రసాద్



కోటవురట్ల అక్టోబర్ 24 (శ్రీ చక్ర ): బీకేపల్లి గ్రామంలో ఒక యువకుడు పురుగు మందు తాగి దుర్మరణం చెందాడు. ఈ ఘటనకు సంబంధించి కోటవురట్ల ఎస్ఐ రమేష్ అందజేసిన వివరాలు ఉన్నాయి. కోటవురట్ల మండలం బాపిరాజు కొత్తపల్లి గ్రామానికి చెందిన,గేటీ ప్రసాదు 23 కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గత కొంతకాలంగా తల్లిదండ్రులు చనిపోవడం, తన చెల్లి నాగమణి వేరొకరికి కాపురం ఇచ్చి తాను ఒంటరిగా ఉండటం వల్ల మనస్థాపానికి గురై, బంధువులు ఉన్నా ఎవరూ పట్టించుకోవడం మనోవేదనకు గురయ్యాడు. దీంతో జీవితం మీద విరక్తి ఈనెల 20వ తేదీన పుట్టి పురుగు మందు తాగి ఆపస్మారక పడి ఉండడం ప్రసాద్ ఈనెల 20వ తేదీనపెదనాన్న కుమారుడు, బహిర్భూమికి వెళ్తూ గమనించాడు. భూమికి వెళ్తూ గమనించాడు. ఈ విషయాన్ని ప్రసాదు చెల్లి నాగమణికి ఫోన్ ద్వారా సమాచానిమిత్తంరం ఇచ్చారు. ప్రసాదును వైద్య నిమిత్తం,నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో వైద్యులు సవైద్యులు సలహా మేరకు వరకు విశాఖ కేజీకి విశాఖ కేజీహెచ్ కి తరలించారు చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మరణించాడు. చెల్లి నాగమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి శవాన్ని బంధువులకు అప్పగించారు.

# రైతులకు అపార నష్టం జేడిఏ విజయ్ కుమార్

**నష్ట నివారణకు అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలి**
**ముంపు పొలాలను పరిశీలించిన అధికారులు**





కాజులూరు, అక్టోబర్ 24( శ్రీచక్ర) గత నాలుగు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు నేలనంటిన వరి చేల తో రైతులకు అపార నష్టం కలిగించిందని ఈవిషయంలో అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని కాకినాడ జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు ఎన్ విజయ్ కుమార్ అధికారులు సూచించారు. ఈ మేరకు శుక్రవారం కాజులూరు మండల పరిధిలోఅకాల వర్షాలతో ముంపుకు గురైన పంట పొలాలను జెడిఏ ఎన్. విజయ్ కుమార్, పెద్దాపురం ఏరువాక డాట్ సైంటిస్ట్ ఏ సీతారామ శర్మ సంయుక్తంగా పరిశీలించారు. మండల పరిదిలో పెదలంక ,కోలంక, నామావానిపాలెం, పల్లిపాలెం గ్రామాలతోపాటు పల్లపు ప్రాంతాలను పరిశీలించి రైతులకు నష్ట నివారణ చర్యలుపై పలు సూచనలు సలహాలు చేశారు .ఈ సందర్భంగా జేడిఏ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల అకాల వర్షాల కారణంగా మండలంలోని అనేక ప్రాంతాల్లో పొలాలు ముంపుకు గురయ్యాయని ఈనిక దశనుండి గింజ పాలు పోసుకునే దశలో ఉన్నాయని ఇవన్నీ నేల నంటడంతో రైతులు చాలా నష్టపోతారన్నారు.పల్లపు ప్రాంతాల్లో నిలిచిన నీటి వల్ల పంటలు దెబ్బతిని, రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటున్నారనీ ఈ పరిస్థితుల్లో వ్యవసాయ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవడం అవసరం ఉందన్నారు. ప్రస్తుతం వరిపంట గింజపాలు పోసుకునే దశ నుండి గింజగా మారుతున్న దశలో ఈవర్షాలు వల్ల అధిక శాతం రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని గుర్తించారు.ముంపు ప్రభావిత ప్రాంతాలను అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించి రైతులతో చర్చించి వారి సమస్యలను వినడం, తగిన సాంకేతిక సలహాలు ఇవ్వడం అత్యవసరం అని గుర్తించామని తెలిపారు .నీటి పారుదల వ్యవస్థలో లోపాలను గుర్తించి, భవిష్యత్తులో ముంపు పునరావృతం కాకుండా నివారణ చర్యలు చేపట్టడం కూడా అవసరం అన్నారు. ప్రభుత్వం నష్టపోయిన రైతులను గుర్తించి త్వరితగతిన అమలు చేయాలనీ రైతులు కొరూతున్నారు. ఈ నెలాఖరు వరకు వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరించడంతో నవంబర్ మొదటివారంలో మరొకసారి పంటపొలాలను పరిశీలించడం జరుగుతుందన్నారు.పంట బీమా పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా రైతులకు ఆర్థిక భరోసా కల్పించవచ్చని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.మొత్తంగా, ముంపు వల్ల కలిగిన నష్టాన్ని తగ్గించేందుకు అధికారులు సమగ్ర ప్రణాళికతో ముందుకు రావాలనీ రైతులు నిరాశలో కాకుండా తిరిగి పంట సాగు చేయగలుగు తారని ప్రభుత్వం,వ్యవసాయ శాఖ కలసి పనిచేయాలని ఇలాగే కృషి చేస్తే మాత్రమే రైతు ఆర్థికంగా బలపడతాడనీ రైతులు ఆశభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కడప ఏడీఏ బాబురావు మండల వ్యవసాయ అధికారి వి.అశోక్, కోలంక సహకార సంఘం చైర్మన్ బోండా వెంకట నరసింహ నాయుడు, నీటి సంఘం డీసీ చైర్మన్ దాట్ల విజయ రాజు, కోలంక మాజీ సహకార సంఘం అధ్యక్షులు భూపతిరాజు రామచంద్ర రాజు వ్యవసాయ శాఖ సహాయకులు దుర్గాప్రసాద్ , సాయిప్రసన్న, పలువురు రైతులు కౌలు రైతులు పాల్గొన్నారు.

# నిరుపేదల బతుకులకు ఆసరా సీఎంఆర్ఎఫ్

**మంత్రి చేతుల మీదుగా సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ**





రామచంద్రపురం, అక్టోబర్ 24 (శ్రీచక్ర)రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదల పక్షపాతిగా పాలన సాగిస్తూ ఆపత్కాలంలో ఉన్న వారికి భరోసాగా నిలుస్తున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలో వివిధ కారణాలతో అనారోగ్యం పాలైన వారి వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను శుక్రవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యతిస్తూ పాలన సాగిస్తుందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 15 నెలల కాలంలోనే రామచంద్రపురం నియోజకవర్గంలో పలు దఫాలు గా సీఎం రిలీఫ్ ఫండ్ కింద చెక్ లను బాధిత కుటుంబాలకు అందించి ఆదుకోవడం జరిగిందని, ఈ రోజు 19 మంది లబ్ధిదారులకు రూ.17 లక్షల 40 వేల 308 చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు అందని ద్రాక్షగా ఉండేదని, గత పాలకులు వైద్య రంగాన్ని పూర్తిగా విస్మరించారిని ఆయన విమర్శించారు. అటు ఆరోగ్యశ్రీలో వీలు కాని, అత్యవసర పరిస్థితుల్లో వైద్య చికిత్స చేసుకున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి అందించి ఆదుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, పలువురు కూటమి పార్టీ నాయకులు, టీడీపీ పట్టణ అధ్యక్షులు ఉండవిల్లి శివ, రూరల్ మండల అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, కె గంగవరం మండల అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్ , మాజీ కౌన్సిలర్ దంగేటి గౌరీ శంకర్, కంచుమర్తి బాబురావు, వైట్ల సూర్య ప్రకాష్, విత్తనాల వెంకటరమణ, వనుం వీరబ్రహ్మం, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థలలో బిజెపి విజయ దుందుభి మోగించాలి

**(భాజపా జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్,.)**



జీలుగుమిల్లి అక్టోబర్ 24 (శ్రీ చక్ర) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పి4 పక్కగా అమలు చేస్తున్నాయని,ప్రపంచంలో భారతదేశం ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో గొప్ప ఆర్థిక శక్తిగా నిలువనుందని జిల్లా బిజెపి అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్ తెలిపారు. కుక్కునూరు, వేలేరుపాడు మండలాల పర్యటనకు వెళ్లే ముందు మండల కేంద్రం జీలుగుమిల్లిలో ఆ పార్టీ సీనియర్ నేత చాత్రాతి ప్రసాద్ ఇంటి వద్ద విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో 11వ స్థానంలో ఉన్న మన దేశం ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిలో నిలుపుతూ వృద్ధిలో నాలుగో స్థానానికి తీసుకొచ్చారని అన్నారు. దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి సాధించడమే కాకుండా పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ప్రధాని మోడీ కి దక్కుద్దన్నారు . రాష్ట్రంలో పేదలకు వైద్యం అందించేందుకు, విద్యార్థులకు వైద్య విద్యను చేరువ చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో వైద్య కళాశాలలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. వైకాపా నాయకులు కూటమి ప్రభుత్వం మీద చేస్తున్న విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. పోలవరం నియోజకవర్గంలో రానున్న స్థానిక ఎన్నికల దృష్ట్యా పార్టీ బలోపేతానికి, క్యాడర్ లో చైతన్యాన్ని నింపేందుకు ఈ పర్యటన చేస్తున్నట్టు తెలిపారు. రానున్న ఎన్నికలలో బిజెపి దుందుభి మోగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షురాలు నిర్మలా కిషోర్, రాష్ట్ర బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బొరగం వెంకటలక్ష్మి, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కేఎల్ ప్రసాద్,మండల బిజెపి అధ్యక్షులు గుడ్ల రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి సుబ్బారెడ్డి, ఎం లక్ష్మణ్ నెహ్రూ రెడ్డి, కోటిరెడ్డి, ఊడ శ్రీనివాసరావు, బాలు, రామకృష్ణ, మురళి, ఓకే సూర్యచంద్రరావు. కిసాన్ మోర్చా నాయకులు, బూత్ లెవెల్ నాయకులు,టి. నర్సాపురం మండల అధ్యక్షులు సాయి విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## పాయకురావుపేట స్టేషన్లో వ్యక్తి మిస్సింగ్ కేసు నమోదు



పాయుకురావుపేట, అక్టోబర్ 24(శ్రీ చక్ర):అనకావల్లి జిల్లా పాయకరావుపేట మండలం, పెద్ద రామభద్ర వురం గ్రామరస్తులైన మారెళ్ళ. అప్పారావు సన్ ఆఫ్ తాతయి. మా నాన్న అయినటువంటి మారెళ్ళ తాతయ్య(65) తేది, 13-10-2024 సామవారం ఉదయం ఇంటి దగ్గర నుండి ఊరు వెళ్తాను అని భార్య నూకరత్నంకు చెప్పాడు. ఏ ఊరు వెళ్తాను అనే వివరములు చెప్పలేదు. ఆలా బయటికి వెళ్లిన వ్యక్తి (మరెళ్ల తాతయ్య )అప్పటి నుండి ఇప్పటి వరుకు ఇంటికి రాలేదు .పల్లు చోట్ల వెతికి వున్నాము కాని మా తండ్రి (తాతయ్య )ఆచూకి తెలియకపోవడముతో 23.10.2025 న పాయకరావుపేట పోలీస్ స్టేషన్ లో కొడుకు మారెళ్ల అప్పారావు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్ల పాయుకురావుపేట సీఐ అప్పన్న గురువారం తెలిపారు. ఈ సందర్బంగా సీఐ చెప్పిన వివరాలు క్రింద విధముగా వున్నాయి పేరు : మారెళ్ల తాతయ్య (65)ఎత్తు :5 అడుగులు రంగు :నలుపు దుస్తులు :తెలుపురంగు సర్టు ఎవరికైన ఆచూకీ తెలిస్తే ఈ క్రింద నెంబర్లుకు ఫోన్ చేయగలరు.9550516877, 8333951647, 7382339500.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన కర్నూలు జిల్లా జైళ్ళ శాఖ నూతన అధికారి



కర్నూలులీగల్,అక్టోబర్24(శ్రీచక్ర): జిల్లా కోర్టులో కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రిలను నూతనంగా వచ్చిన కర్నూలు జిల్లా శాఖ అధికారి జి.రామకృష్ణ యాదవ్ మర్యాదపూర్వకంగా పుష్పగుచ్చమిచ్చి కలిశారు

## భారత సంతతి వ్యక్తిపై మూన్‌లైటింగ్ ఆరోపణలు

**కేసు రుజువయితే 15 ఏళ్ల జైలు ఖరారు**

వాషింగ్టన్,అక్టోబర్24(ఆర్ఎన్ఎ):భారత సంతతికి చెందిన మెహుల్ గోస్వామి అనే వ్యక్తి అమెరికాలో అరెస్టయ్యాడు. మూన్‌లైటింగ్ చేయడమే అతడి అరెస్టుకు కారణం. ఒక వ్యక్తి సాధారణ ఉద్యోగ సమయం తర్వాత కూడా మరో ఉద్యోగం చేయడాన్ని మూన్‌లైటింగ్ అంటారు. న్యూయార్క్ వాసి అయిన గోస్వామి న్యూయార్క్ స్టేట్ ఆఫీస్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సర్వీసెస్‌లో పనిచేస్తున్నాడు. ఇది అతడి ప్రాథమిక ఉద్యోగం. ఈ సమయంలో అతడు మాల్టాలోని గ్లోబల్‌ఫౌండ్రీస్ సెమీకండక్టర్ కంపెనీలో కాంట్రాక్టర్‌గా కూడా విధులు నిర్వహిస్తున్నాడు. 2022 నుంచి అతడు ఇందులో కాంట్రాక్టర్‌గా ఉన్నాడు. ఇ మెయిల్‌ల ఆధారంగా గోస్వామి మూన్‌లైటింగ్‌కు పాల్పడుతున్నట్లు అధికారులు గుర్తించారు. రాష్ట్ర నిధుల్లోంచి దాదాపు రూ.44 లక్షలు దొంగతనం కూడా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వర్తించాల్సిన సమయంలోనే.. ప్రైవేటు కంపెనీ కోసం పనిచేస్తుండటంతో అక్టోబరు 15న అధికారులు అతడిని అరెస్టు చేశారు. జైలు శిక్ష పడుతుంది. ఇక, గోస్వామి అరెస్టు నేపథ్యంలో మూన్‌లైటింగ్ గురించి మరోసారి చర్చ జరుగుతుంది.

# స్పోర్ట్స్ న్యూస్

## స్మృతి మంధానా సెంచరీతో రికార్డుల మోత



భారత మహిళల క్రికెట్ జట్టు ఐసీసీ వన్డే ప్రపంచ కప్‌లో మూడు ఓటముల తరువాత విజయం సాధించింది. డి.వై పాటిల్ క్రికెట్ స్టేడియంలో జరిగిన గ్రూప్ స్టేజీ మ్యాచులో న్యూజిలాండ్‌పై విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ఓపెనర్ స్మృతి మంధానా సెంచరీతో చెలరేగి పలు రికార్డులు తన పేరిట లిఖించుకుంది. మంధానా 95 బంతుల్లో 109 పరుగులు చేసి 10 ఫోర్లు, 4 సిక్సర్లు బాదింది. ఈ ఇన్నింగ్స్‌తో స్మృతి మహిళల వన్డేల్లో అత్యధిక సెంచరీలు చేసిన బ్యాటర్ల జాబితాలో రెండో స్థానానికి చేరుకుంది. ఆమెతో పాటు మరో ఓపెనర్ ప్రతీకా రావల్ సెంచరీ ఇన్నింగ్స్‌లతో టీమ్ ఇండియా సెమీ స్ వైపు అడుగులు వేసింది. స్మృతి మంధానా ఈ అద్భుతమైన సెంచరీతో పలు రికార్డులు సాధించింది. తన వన్డే కెరీర్‌లో స్మృతి మంధానా 14వ సెంచరీ సాధించింది. దీంతో మంధానా న్యూజిలాండ్ సూజీ బేట్స్ (13 సెంచరీలు)ను అధిగమించి ఆస్ట్రేలియా బ్యాటర్ మెగ్ లానింగ్ (15 సెంచరీలు) తర్వాత రెండో స్థానానికి చేరుకుంది.అంతర్జాతీయ క్రికెట్ ఫార్మాట్‌లలో స్మృతి మంధానాకు (టెస్ట్, వన్డే, టీ20) మొత్తం 17వ సెంచరీ ఇది. ఈ ఘనతతో ఆమె అంతర్జాతీయ క్రికెట్‌లో సెంచరీల వరంగా మెగ్ లానింగ్‌తో సమానంగా నిలిచింది.ప్రపంచ కప్ 2025లో ఇది మొదటి సెంచరీ, కాగా మొత్తం ప్రపంచ కప్‌లలో స్మృతి మంధానాకు ఇది మూడో సెంచరీ. ఈ సెంచరీతో వరల్డ్ కప్ శతకాలలో ఆమె భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌తో సమానంగా నిలిచింది.మంధానా తన ఓపెనింగ్ భాగస్వామి ప్రతీకా రావల్‌తో కలిసి 212 పరుగులు జోడించి మహిళల ప్రపంచ కప్‌లో భారత్ తరపున అత్యధిక ఓపెనింగ్ భాగస్వామ్యం సైతం నెలకొల్పింది.ఈ ఏడాది స్మృతి మంధానా ఇప్పటివరకు 29 సిక్సర్లు కొట్టింది. ఆమె 2017లో 28 సిక్సర్లు కొట్టిన దక్షిణాఫ్రికాకు చెందిన లిజెల్ లీ రికార్డును బద్దలు కొట్టింది.

## మొదలు కాబోతున్న భారత్– ఆస్ట్రేలియా టీ20 సిరీస్



భారత్ – ఆస్ట్రేలియా మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ జరుగుతోంది. ఇప్పటికే భారత్ రెండింటిలో ఓడిపోయి సిరీస్ వదులుకుంది. శనివారం ఆఖరి వన్డే ఆడబోతోంది. దీని తరువాత, రెండు జట్ల మధ్య టీ20 సిరీస్ కూడా జరగనుంది. భారత్–ఆస్ట్రేలియా మధ్య టీ20 సిరీస్ అక్టోబర్ 29న కాన్‌బెర్రాలో జరిగే మొదటి మ్యాచ్‌తో ప్రారంభమవుతుంది. టీ20 సిరీస్‌లో భారత జట్టుకు సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా వ్యవహరిస్తారు. ఆస్ట్రేలియాతో జరిగే టీ20 సిరీస్ కోసం కొంతమంది ఆటగాళ్ళు వన్డే సిరీస్ తర్వాతే టీ20 జట్టులో భాగమవుతారు. మిగిలిన ఆటగాళ్లు టీ20 సిరీస్ ప్రారంభానికి ముందు ఆస్ట్రేలియా రాజధాని కాన్‌బెర్రాకు చేరుకున్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో భారత వన్డే జట్టుకు రోహిత్ శర్మ స్థానంలో శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన ఈ మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో రెండు మ్యాచ్‌లు జరిగాయి. టీమ్ ఇండియా రెండు మ్యాచ్‌లలోనూ ఓడిపోయింది. ఆస్ట్రేలియా ఈ సిరీస్‌లో 2–0 తో ఆధిక్యంలో ఉంది. వన్డే సిరీస్‌లో చివరి మూడవ మ్యాచ్ సిడ్నీలో శనివారం జరగనుంది. కెప్టెన్‌గా తొలి టెస్టు సిరీస్‌లో మంచి ఆటతీరుతో ఆకట్టుకున్న శుభ్‌మన్‌గిల్ వన్డే కెప్టెన్‌గా ప్రూవ్ చేసుకోలేకపోయాడు. జరిగిన రెండు మ్యాచ్‌లలో మొదటి మ్యాచ్‌లో బ్యాటింగ్ వైఫల్యంతో ఓడిపోయారు. టాప్ ఆర్డర్ మొత్తం ఫెయిల్ అయ్యింది. రెండో మ్యాచ్‌లో బ్యాటింగ్ బౌలింగ్ ఫర్వాలేదనిపించినా ఫీల్డింగ్ లోపాలు కారణంగా మ్యాచ్‌ను జారవిడుచుకున్నారు. రెండు మ్యాచ్‌లలో కూడా కోహ్లీ పరుగులు చేయకుండానే పెవిలియన్ బాటపట్టాడు. మూడో మ్యాచ్‌లో గెలిచి ఆత్మవిశ్వాసంతో టీ 20 మ్యాచ్ సిరీస్ ఆడాలని టీమిండియా చూస్తోంది. అంతే కాకుండా వన్డే సిరీస్ క్లీన్ స్వీప్ కాకుండా గెలిచేందుకు ప్లాన్‌లు వేస్తోంది.

## అందరి దృష్టి కోహ్లీ పైనే..

భారత్, ఆస్ట్రేలియా మధ్య వన్డే సిరీస్ ఉత్కంఠభరితంగా సాగుతోంది. ఈ సిరీస్‌లో చివరి వన్డే మ్యాచ్ కోసం టీమిండియా సిడ్నీ చేరుకుంది. ఈ మ్యాచ్‌లో అందరి దృష్టి మరోసారి టీమిండియా స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ పైనే ఉంది. ఎందుకంటే, గత రెండు వన్డేల్లో కోహ్లీ పరుగుల ఖాతా తెరవకుండానే డకౌట్ అయ్యాడు. ఒకవేళ సిడ్నీలో జరిగే మూడవ వన్డేలో కూడా విరాట్ సున్నా పరుగులకే ఔటైతే, అనవసర రికార్డును తన పేరు మీద లిఖించుకునే ప్రమాదం ఉంది. భారత్–ఆస్ట్రేలియా సిరీస్‌లో విరాట్ కోహ్లీ ఇప్పటి వరకు ఖాతా తెరవలేకపోయాడు. పెర్త్, ఆడిలైడ్ వన్డేలలో అతను సున్నా పరుగులకే ఔటయ్యాడు. ఒకవేళ విరాట్ కోహ్లీ సిడ్నీలో కూడా సున్నా పరుగులకే ఔటైతే, వన్డే క్రికెట్ చరిత్రలో వరుసగా మూడు సార్లు సున్నా పరుగులకే ఔటైన ఆరో భారత బ్యాట్స్‌మెన్‌గా నిలవనున్నాడు. ఈ జాబితాలో ఇప్పటికే సచిన్ టెండూల్కర్, సూర్యకుమార్ యాదవ్, అనిల్ కుంబ్లే, జహీర్ ఖాన్, ఇషాంత్ శర్మ వంటి దిగ్గజాలు ఉన్నారు. వన్డే క్రికెట్ చరిత్రలో ఏ భారత ఆటగాడు కూడా ఒకే సిరీస్‌లో వరుసగా మూడు సార్లు డకౌట్లు అయిన దాఖలాలు లేవు. ఒకవేళ సిడ్నీలో విరాట్ కోహ్లీ సున్నా పరుగులకే ఔటైతే, ఒకే వన్డే సిరీస్‌లో వరుసగా మూడు డకౌట్లు సాధించిన తొలి భారత ఆటగాడిగా చెత్త రికార్డును తన పేరిట లిఖించుకుంటాడు. విరాట్ కోహ్లీ సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో మునుపటి ప్రదర్శన కూడా అంతగా బాగోలేదు. ఇది కోహ్లీ అభిమానులకు కాస్త ఆందోళన కలిగిస్తోంది. కోహ్లీ సిడ్నీలో ఆడిన 7 వన్డే మ్యాచ్‌లలో కేవలం 146 పరుగులు మాత్రమే చేశాడు. అతని సగటు 25 కంటే తక్కువగా ఉంది. ఈ పేలవమైన గణాంకాలు మూడో వన్డేపై ఒత్తిడిని పెంచుతున్నాయి. గత రెండు మ్యాచ్‌లలో కోహ్లీ రెండు వేర్వేరు బంతులకు ఔటయ్యాడు. బయటకు వెళ్తున్న బంతికి, అలాగే లోపలికి వస్తున్న బంతిని కూడా అర్థం చేసుకోలేక వికెట్ కోల్పోయాడు. వన్డే క్రికెట్‌లో వరుసగా మూడు మ్యాచ్‌ల్లో సున్నా పరుగులకు ఔటైన ఆటగాళ్ల జాబితాలో పలువురు దిగ్గజాల పేర్లు ఉన్నాయి. సచిన్ టెండూల్కర్ (భారత్), రికీ పాంటింగ్ (ఆస్ట్రేలియా), టామ్ లాథమ్ (న్యూజిలాండ్), లాన్స్ క్లూజ్నర్ (దక్షిణాఫ్రికా), సూర్యకుమార్ యాదవ్ (భారత్), షోయబ్ మాలిక్ (పాకిస్థాన్) వంటి గొప్ప ఆటగాళ్లు కూడా ఈ డకౌట్ హ్యాట్రిక్‌ను నమోదు చేశారు.



## ఐకానిక్ స్టైల్‌లో సెలబ్రేషన్ కొనసాగించాం

టీమిండియా క్రికెట్ చరిత్రలో రికార్డు సృష్టిస్తూ.. తొమ్మిదోసారి ఆసియా కప్ 2025 టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఫైనల్లో పాకిస్తాన్‌ను ఓడించి అద్భుతమైన విజయాన్ని నమోదు చేసింది. అయితే ఈ చారిత్రక విజయం తర్వాత టీమిండియాకు క్రీడా ప్రపంచంలో ఎన్నడూ జరగని విచిత్రమైన సంఘటన ఎదురైంది. ఏసీసీ, పాకిస్తాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) అధ్యక్షుడు మొహ్సిన్ నఖ్వీ విజేతగా నిలిచిన భారత జట్టుకు ట్రోఫీని అందించడానికి నిరాకరించడమే కాకుండా.. దాన్ని తీసుకుని తన హోటల్ గదికి వెళ్లిపోయారు. దీంతో భారత జట్టు ట్రోఫీ లేకుండానే మైదానాన్ని వీడాల్సి వచ్చింది. ఈ వివాదాస్పద, సిగ్గులేని చర్యకు సంబంధించిన తాజా సంచలన వివరాలను ఫైనల్‌లో 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును గెలుచుకున్న యువ సంచలనం తిలక్ వర్మ, 'బ్రేక్‌ఫాస్ట్ విత్ ఛాంపియన్స్' కార్యక్రమంలో వెల్లడించారు. తమకు ఎదురైన నిరాశను వివరిస్తూ ట్రోఫీ ప్రెజెంటేషన్ కోసం భారత జట్టు ఎంత సమయం ఎదురు చూసిందో తిలక్ వర్మ వెల్లడించారు. "మేము నిజానికి ఓ గంటపాటు మైదానంలోనే ఎదురు చూశాం. టీవీ విజువల్స్‌లో చూస్తే ఆ సమయంలో నేను అలసిపోయి మైదానంలో పడుకుని ఉండటం కనిపిస్తుంది. మిగిలిన జట్టు సభ్యులు కూడా అలాగే పడుకున్నారు," అని తిలక్ వర్మ ఆ రోజు పరిస్థితిని వివరించారు. అయితే ఆ సమయంలో ఏం జరుగుతోందో ఆటగాళ్లకు తెలియదని తిలక్ స్పష్టం చేశారు. "ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ రీల్స్ చేయడంలో బిజీగా ఉన్నాడు. ట్రోఫీ ఇప్పుడే వస్తుందని అనుకుంటూ మేము నిరీక్షించాం. కానీ ఒక గంట గడిచినా ట్రోఫీ మాత్రం ఎక్కడా కనిపించలేదు" అని మొహ్సిన్ నఖ్వీ చర్య గురించి తమకు తర్వాతే తెలిసిందని తిలక్ వర్మ పేర్కొన్నారు.ఎంతకీ ట్రోఫీ రాదని స్పష్టమైన తర్వాత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని టీమిండియా నిరాశ చెందకుండా, తమ విజయాన్ని ప్రత్యేక పద్ధతిలో సెలబ్రేట్ చేసుకోవాలని నిర్ణయించుకుంది. 2024 టీ20 ప్రపంచ కప్‌లో రోహిత్ శర్మ జట్టు చేసిన ఐకానిక్ స్లో–మోషన్ వాక్ తరహాలో ఆసియా కప్ ట్రోఫీ లేకుండానే హాస్యాస్పదంగా వేడుకలు చేసుకున్నారు.ఈ ప్రత్యేకమైన నో–ట్రోఫీ వేడుక ఆలోచన అర్ష్‌దీప్ సింగ్‌దే అని తిలక్ వర్మ తెలిపారు. "మనం ఒక మంచి వాతావరణాన్ని సృష్టిద్దాం అని అర్ష్‌దీప్ అన్నాడు. ట్రోఫీ లేకుండానే 2024 టీ20 ప్రపంచ కప్‌లో సెలబ్రేట్ చేసుకున్న విధంగానే చేద్దామని చెప్పాడు. "అభిషేక్ శర్మ, నేను, మరో 5–6 మంది దానికి వెంటనే సరే అన్నాం. ఆ తర్వాత మేము ఆ ఐకానిక్ స్టైల్‌లో సెలబ్రేషన్‌ను కొనసాగించాం" అని తిలక్ వివరించారు.

## సెమీస్ చేరుకున్న టీమిండియా..

సొంతగడ్డపై భారత మహిళల జట్టు ఎట్టకేలకు సెమీస్‌కు చేరుకుంది. వరుసగా మూడు మ్యాచ్‌లు ఓడిపోయినప్పటికీ న్యూజిలాండ్‌పై అక్టోబర్ 23న కీలక విజయాన్ని అందుకొని సెమీస్ బెర్త్ కన్ఫర్మ్ చేసుకుంది. ఇండియాతో పాటు ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, సౌతాఫ్రికా జట్లు సెమీస్ కు అర్హత సాధించాయి. టోర్నీలో మిగిలిన మ్యాచ్‌లు నామమాత్రం కానున్నాయి. భారత్ విషయానికి వస్తే చివరి మ్యాచ్ ఆదివారం, అక్టోబర్ 26 బంగ్లాదేశ్‌తో తలపడాల్సి ఉంటుంది. ఈ టోర్నీలో మొదటి రెండు మ్యాచ్‌ల్లో విజయాన్ని సాధించిన ఇండియా.. ఆ తరువాత గాడితప్పింది. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. అయినప్పటికి కివీస్‌పై విజయంతో సెమీస్‌కు చేరుకుంది. ఇక ఇప్పుడు అందరి దృష్టి సెమీస్‌లో భారత ప్రత్యర్థి ఎవరు అన్నదానిపైనే పడింది. ప్రస్తుతం ఆస్ట్రేలియా 11 పాయింట్లతో పట్టికలో అగ్రస్థానంలో ఉంది. 10 పాయింట్లతో దక్షిణాఫ్రికా రెండో స్థానంలో ఉండగా, 9 పాయింట్లతో ఇంగ్లాండ్ మూడో స్థానంలో నిలిచింది. ఇక భారత్ 6 పాయింట్లతో నాలుగో స్థానానికి చేరుకుంది. అన్ని జట్లు కూడా లీగ్ స్టేజీలో తమ చివరి మ్యాచ్‌లను ఆడాల్సి ఉంది. ఈ క్రమంలో పాయింట్ల పట్టికలో టాప్–4 స్థానాల్లో మార్పులు చోటు చేసుకోవచ్చు. అయితే.. భారత్ తమ చివరి మ్యాచ్‌లో విజయం సాధించినా కూడా 8 పాయింట్లే ఉంటాయి. ఇప్పుడున్న పాయింట్ల ప్రకారం చూసినా కూడా ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్ జట్లను దాటలేదు. కాబట్టి నాలుగో స్థానంలోనే భారత్ సెమీస్‌లో అడుగుపెట్టనుంది. ప్రపంచకప్ నిబంధనల ప్రకారం సెమీస్‌లో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన జట్టు నాలుగో స్థానంలో నిలిచిన జట్టుతో తలపడాల్సి ఉంది. ప్రస్తుతం ఆసీస్ అగ్రస్థానంలో ఉంది. తమ చివరి మ్యాచ్‌లో ఆసీస్ జట్టు దక్షిణాఫ్రికాతో ఆడనుంది. ఈ మ్యాచ్‌లో ఆసీస్ గెలిస్తే.. అగ్రస్థానంతోనే సెమీస్‌లో అడుగుపెడుతుంది. ఒకవేళ దక్షిణాఫ్రికా గెలిస్తే.. అప్పుడు సఫారీలు 12 పాయింట్లతో అగ్రస్థానంతో సెమీస్‌కు చేరుకుంటుంది. అంటే ఈ లెక్కన.. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మ్యాచ్‌లో గెలిచిన జట్టుతో భారత్ సెమీస్‌లో తలపడనుంది. అక్టోబర్ 30న భారత్ సెమీస్ మ్యాచ్ ఆడనుంది.

## కుల్దీప్, అక్షర్లతో జట్టు సరైన కూర్పు

### పీయూష్ చావ్లా, హర్భజన్ సింగ్ సూచన

భారత క్రికెట్‌లో, ముఖ్యంగా ప్రపంచకప్ సమీపిస్తున్న వేళ, జట్టు ఎంపిక ఎప్పుడూ చర్చనీయాంశమే. ఆస్ట్రేలియాతో జరిగిన రెండో వన్డే లో భారత్ ఓటమి పాలైన తరువాత, మాజీ క్రికెటర్ల విమర్శలు మరింత పెరిగాయి. ఈ సందర్భంలో, చెన్నై సూపర్ కింగ్స్ మాజీ స్పిన్నర్స్ ఒకరు చేసిన వ్యాఖ్యలు క్రికెట్ అభిమానులను ఆలోచింపజేస్తున్నాయి. భారత జట్టు ఫ్లెక్సిబిలిటీ పేరుతో ముగ్గురు అత్యుత్తమ ఆటగాళ్లను ఒకేసారి జట్టులోకి తీసుకోవడంపై సదరు మాజీ స్పిన్నర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వారు మరెవరో కాదు, భారత జట్టుకు, చెన్నై తరపున కూడా ఆడిన అనుభవం ఉన్న ప్లేయర్లు పీయూష్ చావ్లా, హర్భజన్ సింగ్. ఆస్ట్రేలియాతో జరిగిన రెండో వన్డేలో భారత్ మధ్య ఓవర్లలో తడబడింది. లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్ డెప్త్ కోసం ప్రయత్నిస్తున్న క్రమంలో, జట్టు మేనేజ్‌మెంట్ కీలకమైన బౌలర్లను పక్కన పెట్టడంపై చావ్లా దృష్టి సారించారు. ఇందులో అక్షర్ పటేల్ , వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్ లు ఉన్నారు. "ఈ ముగ్గురు ఆటగాళ్లలో (అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్) ఇద్దరిని మాత్రమే తుది జట్టులో ఉంచాలి" అంటూ పీయూష్ చావ్లా అభిప్రాయపడ్డారు.చావ్లా తన అభిప్రాయాన్ని మరింత వివరిస్తూ, జట్టు కూర్పు విషయంలో స్పష్టత అవసరమని తెలిపారు. భారత జట్టులో ఒక నాణ్యమైన, వికెట్ తీయగల స్పెషలిస్ట్ స్పిన్నర్ ఉండడం అత్యవసరం. కాబట్టి, కుల్దీప్ యాదవ్ను తప్పక ఆడించాలి. వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్ ఇద్దరూ బ్యాటింగ్ చేయగల ఆల్‌రౌండర్లే. అయితే, ఒకేసారి ఇద్దరిని ఆడించడం వల్ల జట్టులో బౌలింగ్ విభాగం బలం తగ్గుతుందని చావ్లా అన్నారు.ఈ సిరీస్‌లో కుల్దీప్ యాదవ్‌కు బదులుగా వాషింగ్టన్ సుందర్‌ను తీసుకున్నారు. సుందర్ బ్యాటింగ్ చేయగలడనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నారని, అయితే దీనివల్ల ఒక అద్భుతమైన వికెట్ టేకింగ్ స్పిన్నర్‌ను కోల్పోయామని చావ్లా ఆవేదన వ్యక్తం చేశారు. "అక్షర్ పటేల్ ఇప్పటికే బౌలింగ్, లోయర్ ఆర్డర్ బ్యాటింగ్‌తో జట్టుకు అవసరమైన సమతుల్యతను అందిస్తున్నాడు. అతడికి తోడుగా వికెట్ తీయగల కుల్దీప్ యాదవ్ను ఎంచుకోవాలి. సుందర్‌ను తీసుకుంటే, అది కేవలం 'జట్టులో ముగ్గురు స్పిన్నర్లు' అనే సంఖ్యను పెంచడమే తప్ప, మ్యాచ్ గెలిపించే నాణ్యమైన బౌలింగ్ అందించదు" అంటూ విమర్శలు గుప్పించాడు. జట్టు ఎంపికలో భారత్ 'వికెట్ టేకింగ్ ఆప్షన్స్' కంటే 'ఆల్‌రౌండర్ సామర్థ్యాన్ని' ఎక్కువగా పరిగణలోకి తీసుకుంటోందని చావ్లా విమర్శించారు. ఒక ఫాస్ట్ బౌలింగ్‌కు అనుకూలించే పిచ్‌పై, నలుగురు సీమర్లు, ఇద్దరు స్పెషలిస్ట్ స్పిన్నర్లు (కుల్దీప్, అక్షర్) ఉండటం సరైన కూర్పు అవుతుందని ఆయన సూచించారు. మొత్తంగా, ఆస్ట్రేలియా చేతిలో ఎదురైన ఓటమి, ముఖ్యంగా బ్యాటింగ్ వైఫల్యం, బలహీనమైన బౌలింగ్ కాంబినేషన్ అని మాజీలు చెబుతున్నారు. ప్రపంచకప్ ముందు జట్టు కూర్పుపై ఈ విమర్శలు తీవ్ర చర్చకు దారి తీసే అవకాశం ఉంది.



## ఆస్ట్రేలియా జట్టులో అనూహ్యంగా కీలక మార్పులు

### కీలక ఆటగాళ్లకు విశ్రాంతినిచ్చే అవకాశం

భారత్‌తో జరగబోయే చివరి వన్డే మ్యాచ్, తదుపరి టీ20 సిరీస్ కోసం ఆస్ట్రేలియా జట్టులో అనూహ్యంగా కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా యాషెస్ సిరీస్ సన్నాహాల కోసం కొందరు కీలక ఆటగాళ్లకు విశ్రాంతి ఇవ్వడంతో ఈ మార్పులు అనివార్యమయ్యాయి. ఈ మార్పుల మధ్య స్టార్ ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ తిరిగి జట్టులోకి రావడంతో భారత్‌కు ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి.ఇంగ్లాండ్‌తో నవంబర్ 21 నుంచి ప్రారంభమయ్యే యాషెస్ టెస్ట్ సిరీస్‌కు సిద్ధమయ్యేందుకు ఆస్ట్రేలియా జట్టు యాజమాన్యం కీలక ఆటగాళ్లను షెఫీల్డ్ షీల్డ్ మ్యాచ్‌లు ఆడాలని సూచించింది. ఈ వ్యూహంలో భాగంగానే మార్నస్ లబుషేన్ చివరి వన్డేకు ముందే జట్టు నుంచి వైదొలిగాడు. జోష్ హేజిల్‌వుడ్ (మొదటి 2 టీ20 మ్యాచ్‌లు), షాన్ అబాట్ (మొదటి 3 టీ20 మ్యాచ్‌లు) కూడా తమ నిర్ణీత మ్యాచ్‌లు ఆడిన తర్వాత టెస్ట్ క్రికెట్ సన్నాహాల కోసం టీ20 జట్టు నుండి విరామం తీసుకుంటారు.మణికట్టు గాయం కారణంగా సెప్టెంబర్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌కు దూరమైన ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్ పూర్తిగా కోలుకున్నాడు. భారత్‌తో జరిగే టీ20 సిరీస్‌లోని చివరి మూడు మ్యాచ్‌లలో అతను జట్టులో భాగం కానున్నాడు. దీంతో పాటు పశ్చిమ ఆస్ట్రేలియాకు చెందిన యువ ఫాస్ట్ బౌలర్ మహ్లీ బియర్డ్‌మ్యాన్‌కు టీ20 జట్టులో చోటు దక్కింది. అది అతని అంతర్జాతీయ అరంగేట్రంగా నిలిచే అవకాశం ఉంది. మాక్స్‌వెల్‌తో పాటు బెన్ ద్వార్షుయిస్, జోష్ ఫిలిప్, మహ్లీ బియర్డ్‌మ్యాన్ టీ20 స్క్వాడ్‌లో చేర్చబడ్డారు.వన్డే జట్టులో మార్పులు: లబుషేన్ నిష్క్రమణతో, జాక్ ఎడ్వర్డ్స్, మ్యాట్ కుహ్నేమన్‌లను వన్డే జట్టులోకి తీసుకున్నారు. సిడ్నీలో జరిగే చివరి వన్డే మ్యాచ్ కోసం జోష్ ఇంగ్లిస్ తిరిగి వచ్చే అవకాశం ఉంది.న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌లో మాక్స్‌వెల్ స్థానంలో ఆడిన జోష్ ఫిలిప్ ఈ టీ20 సిరీస్‌లో కూడా జట్టులో ఉన్నాడు. బెన్ ద్వార్షుయిస్ నాలుగో, ఐదో టీ20 మ్యాచ్‌లకు జట్టులో చేరతాడు. పాట్ కమిన్స్ వెన్నునొప్పి, కామెరాన్ గ్రీన్ శస్త్రచికిత్స తర్వాత నెమ్మదిగా కోలుకుంటున్న నేపథ్యంలో షాన్ అబాట్, మైఖేల్ నెసర్, బ్రెండన్ డోగెట్ వంటి ఫాస్ట్ బౌలర్లను ఆస్ట్రేలియా తమ బౌలింగ్‌ను బలోపేతం చేసుకోవడానికి సిద్ధం చేస్తోంది.భారత్‌తో చివరి వన్డే జట్టు: మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, అలెక్స్ కేరీ, కూపర్ కాన్లీ, జాక్ ఎడ్వర్డ్స్, నాథన్ ఎల్లిస్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మాథ్యూ కుహ్నేమన్, మిచెల్ ఓవెన్, జోష్ ఫిలిప్ (వికెట్ కీపర్), మ్యాట్ రెన్షా, మాథ్యూ షార్ట్, మిచెల్ స్టార్క్, ఆడమ్ జంపా.



# రోజూ ఇదో చెంచా తింటే .. చిరుత పులిలా చెలరేగిపోతారు!





అవిసె గింజలు, చిన్నవిగా కనిపించే ఈ గింజలు, ఆరోగ్యానికి చేసే మేలు మాత్రం చాలా గొప్పది. వీటిలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, ఫైబర్, లిగ్నాన్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. అందుకే వీటిని సూపర్ ఫుడ్ అని కూడా అంటారు. అనేక రోగాలను తగ్గించే గుణాలు ఈ గింజల్లో ఉన్నాయి. రోజూ ఒక చెంచా అవిసె గింజల పొడిని తీసుకోవడం వలన మన శరీరానికి ఎన్నో విధాలుగా మేలు జరుగుతుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: అవిసె గింజలలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి మన గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి. దీనివల్ల రక్తనాళాలు ఆరోగ్యంగా ఉంటాయి, రక్తపోటు నియంత్రణలో ఉంటుంది, గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది.! జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: అవిసె గింజలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచడంలో చాలా ముఖ్యమైనది. ఇది మలబద్ధకాన్ని నివారిస్తుంది, పేగు కదలికలను సులభతరం చేస్తుంది, జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. అంతేకాకుండా, ఫైబర్ కడుపు నిండిన భావనను కలిగిస్తుంది, దీని వలన అతిగా తినడం తగ్గుతుంది, బరువు నియంత్రణలో కూడా సహాయపడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: ఈ గింజలలోని ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఫైబర్ ఆహారం నుండి చక్కెరను నెమ్మదిగా రక్తప్రవాహంలోకి విడుదల చేస్తుంది, దీని వలన రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా ఉంటాయి. ఇది మధుమేహం ఉన్నవారికి లేదా మధుమేహం వచ్చే ప్రమాదం ఉన్నవారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది: అవిసె గింజలలో ఫైబర్ , ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఈ రెండూ బరువు తగ్గడానికి సహాయపడతాయి. ఫైబర్ కడుపు నిండిన భావనను కలిగిస్తుంది, దీని వలన తక్కువ ఆహారం తీసుకుంటాము. ఆరోగ్యకరమైన కొవ్వులు జీవక్రియను పెంచుతాయి . కొవ్వును కరిగించడంలో సహాయపడతాయి. అవిసె గింజలలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మం , జుట్టు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు చర్మాన్ని తేమగా ఉంచుతాయి, పొడిబారకుండా చేస్తాయి . చర్మం మృదువుగా మరియు కాంతివంతంగా ఉండటానికి సహాయపడతాయి. యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి, వృద్ధాప్య ఛాయలను తగ్గిస్తాయి . చర్మ వ్యాధులను నివారిస్తాయి. అలాగే, అవిసె గింజలు జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి, జుట్టును బలంగా , ఆరోగ్యంగా ఉంచుతాయి. కీళ్ల నొప్పులు, ఆర్థరైటిస్ సమస్యలను తగ్గిస్తుంది. అవిసె గింజలలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు , లిగ్నాన్స్ ఉంటాయి. ఈ రెండింటికి శోథ నిరోధక లక్షణాలు ఉన్నాయి. ఇవి శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడతాయి. దీర్ఘకాలిక మంట అనేక ఆరోగ్య సమస్యలకు కారణమవుతుంది, అవిసె గింజలు దీన్ని నివారించడంలో సహాయపడతాయి. కీళ్ల నొప్పులు, ఆర్థరైటిస్ వంటి సమస్యలు ఉన్నవారికి అవిసె గింజలు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: అవిసె గింజలలో యాంటీఆక్సిడెంట్లు , పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. బలమైన రోగనిరోధక వ్యవస్థ వ్యాధులు , ఇన్ఫెక్షన్ల నుండి మనల్ని రక్షిస్తుంది. హార్మోన్ల సమతుల్యతను మెరుగుపరుస్తుంది: అవిసె గింజలలో లిగ్నాన్స్ ఉంటాయి. ఇవి ఫైటోఈస్ట్రోజెన్‌లు, ఇవి శరీరంలో ఈస్ట్రోజెన్ హార్మోన్ లాగా పనిచేస్తాయి. లిగ్నాన్స్ మహిళల్లో హార్మోన్ల సమతుల్యతను మెరుగుపరచడంలో సహాయపడతాయి, ముఖ్యంగా రుతుక్రమం ఆగిన తర్వాత వచ్చే సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. క్యాన్సర్ నివారణకు సహాయపడుతుంది: అవిసె గింజలలో లిగ్నాన్స్ , యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఈ రెండింటికి క్యాన్సర్ నివారణ లక్షణాలు ఉన్నాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం, అవిసె గింజలు రొమ్ము క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్, పెద్దప్రేగు క్యాన్సర్ వంటి కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. అయితే, ఈ విషయంలో మరింత పరిశోధన అవసరం. ఎలా తీసుకోవాలి: అవిసె గింజల పొడిని రోజుకు ఒక చెంచా తీసుకోవడం చాలా సులభం. మీరు దీన్ని వివిధ రకాలుగా తీసుకోవచ్చు. దీనిని స్మూతీలలో కలుపుకోవచ్చు. పెరుగు లేదా ఓట్‌మీల్‌లో కలిపి తీసుకోవచ్చు. సలాడ్‌లు లేదా కూరగాయలపై చల్లుకోవచ్చు. బేకింగ్ వంటకాల్లో ఉపయోగించవచ్చు. నేరుగా నీటితో కలిపి తీసుకోవచ్చు. అయితే అవిసె గింజలను ఎప్పుడూ వేయించకుండా లేదా వేడి చేయకుండా తీసుకోవాలి. వేడి చేస్తే వాటిలోని పోషకాలు తగ్గిపోతాయి. ఈ పొడిని నిల్వ చేయడానికి గాలి చొరబడని కంటైనర్‌లో రిఫ్రిజిరేటర్‌లో ఉంచాలి. అవిసె గింజల పొడిని తీసుకునేటప్పుడు తగినంత నీరు త్రాగాలి, ఎందుకంటే అవి ఫైబర్ అధికంగా కలిగి ఉంటాయి. మీరు ఏదైనా వైద్యపరమైన సమస్యలతో బాధపడుతుంటే లేదా మందులు వాడుతుంటే, అవిసె గింజల పొడిని తీసుకునే ముందు మీ వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# పరగడుపున ఈ నీళ్లను తాగితే... షుగర్ తో పాటు వంద రోగాలకు స్వస్తి!

ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు. ఆరోగ్యంగా ఉండాలి అనుకునేవారు ప్రతిరోజు మనకు ఆరోగ్యాన్ని ఇచ్చే దినుసులను గురించి తెలుసుకొని వాటిని ఉపయోగించాలి. అలా మనకు ఆరోగ్యాన్ని ఇచ్చే వాటిలో మెంతులు ఒకటి. మెంతులను రాత్రి నీళ్లలో నానబెట్టి తెల్లవారుజామున తాగితే అనేక అనారోగ్య సమస్యలు దూరమవుతాయి. మెంతులు మీ డయాబెటిస్ ను కంట్రోల్ చేస్తుంది. బరువు పెరగకుండా నిరోధిస్తుంది. మీ ఆకలిని అదుపులో ఉంచుతుంది. మలబద్ధకం వంటి సమస్యలను దూరం చేస్తుంది. మెంతి గింజల నీటితో ఆరోగ్యం ప్రతిరోజు ఒకటి నుంచి రెండు టీ స్పూన్ల మెంతి గింజలను రాత్రిపూట నానబెట్టి పరగడుపున తాగితే మీ జీవక్రియ వేగవంతం కావడమే కాకుండా రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రించేలా చేస్తుంది. ప్రతిరోజు ఉదయం పరగడుపున మెంతి గింజల నీళ్లను తాగితే జీర్ణ క్రియ మెరుగుపడుతుంది. ఫైబర్ జీర్ణవ్యవస్థలోని ఆహార కదలికలను ప్రోత్సహించడంతోపాటు మలబద్ధకాన్ని నివారిస్తాయి. బరువును తగ్గించే మెంతి గింజల నీళ్ళు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడమే కాకుండా డయాబెటిస్ ను కంట్రోల్ లో ఉంచుతుంది. మెంతి గింజల నీరు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది .మెంతి గింజలలో ఉండే ఫైబర్ చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడానికి, గుండె జబ్బులను నివారించడానికి ఉపయోగపడుతుంది. మెంతి గింజల నీళ్లు మన బరువును తగ్గించడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. ఇది మనకు కడుపు నిండిన భావనను కలిగించి అధిక ఆహారం తీసుకోకుండా చేస్తుంది. మెంతి గింజల నీళ్లతో రోగ నిరోధక శక్తి మెంతి గింజల నీళ్లు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మెంతి గింజలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మన చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు మొటిమలు లేదా మచ్చలను తగ్గించడంలో సహాయ పడతాయి. మెంతి గింజల నీళ్లు రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు, శరీరం ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యాన్ని పెంచుతాయి. ఇది నొప్పులను, వాపులను తగ్గిస్తుంది. ఆర్థరైటిస్ వంటి లక్షణాలను తగ్గించడానికి కూడా మెంతి గింజల నీళ్లు ఉపయోగపడతాయి. మెంతి గింజల నీళ్ళతో జుట్టుకు ఆరోగ్యం మెంతి గింజలు నీళ్లు గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి. మహిళలలో రుతు సమస్యలను తగ్గిస్తాయి. జుట్టు పెరుగుదలకు మెంతి గింజల నీళ్లు ఉపయోగపడతాయి. మెంతి గింజలు ప్రోటీన్, నికోటినిక్ ఆమ్లానికి మంచి మూలం. ఇవి జుట్టు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. మెంతి గింజల నీళ్లు తాగడం వల్ల ఇది జుట్టు పెరుగుదలకు దోహదం చేస్తుంది. జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది.







# ఈ మసాలా దినుసులతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు!




మన నిత్యజీవితంలో ఉపయోగించే మసాలా దినుసులు మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తాయి అనే విషయం ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా తెలుసుకోవాలి. మసాలా దినుసులను మనం వివిధ రకాల వంటకాలలో సువాసనను, రుచిని పెంచడానికి ఉపయోగిస్తూ ఉంటాం. అయితే అటువంటి మసాలా దినుసులు మనకు కావాల్సిన ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు దాగున్నాయి .అవి మన శరీరానికి ఆరోగ్యాన్ని ఇస్తున్నాయి. వాటి గురించి ప్రస్తుతం తెలుసుకుందాం. లవంగాలు లవంగాలలో యాంటీ ఫంగల్ లక్షణాలు ఉంటాయి. లవంగాలు వంటల రుచిని పెంచడమే కాకుండా జలుబు, దగ్గు, పంటి నొప్పి వంటి సమస్యలకు ఎంతో బాగా పనిచేస్తాయి. లవంగాలను ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల మన జీర్ణక్రియ, అజీర్ణం, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను లవంగాలు నివారిస్తాయి. యాలుకలు వివిధ వంటకాలలో ఉపయోగించే యాలకులు మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తాయి. యాలుకలను ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల అధిక రక్తపోటు నియంత్రించబడుతుంది. డిప్రెషన్ ను తగ్గించడానికి యాలుకలు ఎంతో ఉపయోగపడతాయి. యాలకులు జీర్ణక్రియను మెరుగుపరిచి జీర్ణ సంబంధిత సమస్యలకు పరిష్కారంగా ఉంటాయి. ఒత్తిడిని, ఆందోళనను తగ్గించడంలో యాలుకలు ఎంత బాగా ఉపయోగపడతాయి. దాల్చిన చెక్క దాల్చిన చెక్క మనకు ఆరోగ్యాన్ని ఇవ్వడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. చర్మ ఆరోగ్యాన్ని, మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అధిక రక్తపోటును తగ్గిస్తుంది. డయాబెటిస్ తగ్గించడానికి కూడా ఎంతగానో దోహదం చేస్తుంది. దాల్చిన చెక్కలో మన చర్మానికి ఆరోగ్యాన్నిచ్చే గుణాలు కూడా ఉన్నాయి. మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి. బిర్యానీ ఆకు బిర్యానీ ఆకు మన శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. ఇది యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్ లను నివారిస్తుంది. చర్మ ఆరోగ్యాన్ని కూడా బిర్యానీ ఆకు మెరుగుపరుస్తుంది. డయాబెటిస్ ను ఒత్తిడిని తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థను బలోపేతం చేస్తుంది. కడుపునొప్పి, తలనొప్పి, జలుబు వంటి వాటికి ఎంతో బాగా ఉపయోగపడుతుంది. బిర్యానీ ఆకులో మన శరీరానికి కావాల్సిన ఎన్నో పోషకాలు ఉంటాయి.

# డయాబెటిస్ రోగులు పుచ్చకాయ తింటే ప్రాణాలకే ప్రమాదమా?

పుచ్చకాయ వేసవి కాలంలో చాలా మందికి ఇష్టమైన పండు, ఇది రుచికరమైనది మాత్రమే కాకుండా ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉంటుంది. అయితే, డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయ తినడం గురించి జాగ్రత్తగా ఉండాలి, ఎందుకంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిలను ప్రభావితం చేస్తుంది. డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయ తినవచ్చా లేదా అనేది తెలుసుకోవడానికి, పుచ్చకాయ యొక్క పోషక విలువలు, గ్లైసెమిక్ సూచిక మరియు గ్లైసెమిక్ లోడ్ గురించి తెలుసుకోవడం ముఖ్యం. పుచ్చకాయలో పోషక విలువలు: పుచ్చకాయలో నీరు ఎక్కువగా ఉంటుంది, దాదాపు 92% నీరు ఉంటుంది. కేలరీలు తక్కువగా ఉంటాయి. విటమిన్లు, ఖనిజాలు కూడా ఉన్నాయి. దీనిలో విటమిన్ సి, ఎ, పొటాషియం, మెగ్నీషియం, లైకోపీన్ వంటి పోషకాలు ఉన్నాయి. దీనిలోని విటమిన్ ఎ రోగనిరోధక శక్తికి, చర్మ ఆరోగ్యానికి అవసరమైన యాంటీఆక్సిడెంట్. దీనిలోని పొటాషియం రక్తపోటును నియంత్రించడానికి , గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి అవసరం. పుచ్చకాయలో ఉండే లైకోపీన్ యాంటీఆక్సిడెంట్, ఇది గుండె జబ్బులు , కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. చూస్తేనే వాంతులు ఖాయం పుచ్చకాయతో ఆరోగ్య ప్రయోజనాలు: మితంగా తిన్నప్పుడు పుచ్చకాయ డయాబెటిస్ ఉన్నవారికి కొన్ని ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటుంది. దీనిలో నీరు ఎక్కువగా ఉంటుంది, ఇది డయాబెటిస్ ఉన్నవారికి ముఖ్యమైనది, ఎందుకంటే వారు నిర్జలీకరణానికి గురయ్యే ప్రమాదం ఉంది. దీనిలోని విటమిన్ సి , లైకోపీన్ వంటి యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి, ఇవి కణాలను నష్టం నుండి రక్షించడంలో సహాయపడతాయి. పుచ్చకాయలో విటమిన్ ఎ, పొటాషియం , మెగ్నీషియం వంటి విటమిన్లు , ఖనిజాలు ఉన్నాయి, ఇవి మొత్తం ఆరోగ్యానికి అవసరం. దీనిలోని ఫైబర్ తక్కువగా ఉన్నప్పటికీ, ఇది ఇప్పటికీ కొంత ఫైబర్‌ను అందిస్తుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో మరియు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. । గ్లైసెమిక్ సూచిక: గ్లైసెమిక్ సూచిక (ఉఎ) అనేది ఒక ఆహారం రక్తంలో చక్కెర స్థాయిలను ఎంత త్వరగా పెంచుతుందో కొలిచే సంఖ్య. అధిక ఉఎ ఆహారాలు రక్తంలో చక్కెర స్థాయిలను త్వరగా పెంచుతాయి, అయితే తక్కువ ఉఎ ఆహారాలు రక్తంలో చక్కెర స్థాయిలను నెమ్మదిగా పెంచుతాయి. గ్లైసెమిక్ లోడ్ అనేది ఆహారంలోని పరిమాణం మరియు ఉఎ రెండింటినీ పరిగణలోకి తీసుకునే సంఖ్య. ఉఒ అనేది రక్తంలో చక్కెర స్థాయిలపై ఒక ఆహారం యొక్క మొత్తం ప్రభావాన్ని మరింత ఖచ్చితంగా అంచనా వేస్తుంది. డయాబెటిస్ రోగులు పుచ్చకాయ తింటే: డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయ తినవచ్చా లేదా అనేది వారి వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితి , రక్తంలో చక్కెర స్థాయిలపై ఆధారపడి ఉంటుంది. సాధారణంగా, డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయను మితంగా తినవచ్చు. పుచ్చకాయలో చక్కెర ఎక్కువగా ఉన్నప్పటికీ, దానిలో ఫైబర్ , నీరు కూడా ఉన్నాయి, ఇవి చక్కెర శోషణను నెమ్మదిస్తాయి . రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరగకుండా నిరోధిస్తాయి. ఇతర ఆహారాలతో కలిపితింటే?: అయితే, డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయను తినేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. పుచ్చకాయను చిన్న భాగాలలో తినడం ముఖ్యం. ఒక కప్పు పుచ్చకాయలో దాదాపు 15 గ్రాముల కార్బోహైడ్రేట్లు ఉంటాయి. పుచ్చకాయను ప్రోటీన్ , ఆరోగ్యకరమైన కొవ్వులు కలిగిన ఇతర ఆహారాలతో కలిపి తినడం రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరగకుండా నిరోధించడంలో సహాయపడుతుంది. మీరు పుచ్చకాయను గింజలు, విత్తనాలు లేదా పెరుగుతో తినవచ్చు. రక్తంలో చక్కెర స్థాయిలను పర్యవేక్షించడం: పుచ్చకాయ తిన్న తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలను పర్యవేక్షించడం ముఖ్యం, అది మీ రక్తంలో చక్కెర స్థాయిలను ఎలా ప్రభావితం చేస్తుందో తెలుసుకోవడానికి. డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయ తినడం గురించి సందేహాలు ఉంటే, వైద్యుడు లేదా డైటీషియన్‌ను సంప్రదించడం మంచిది. వారు మీ వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా సరైన సలహా ఇవ్వగలరు. డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయను మితంగా తినవచ్చు. పుచ్చకాయలో చక్కెర ఎక్కువగా ఉన్నప్పటికీ, దానిలో ఫైబర్ మరియు నీరు కూడా ఉన్నాయి, ఇవి చక్కెర శోషణను నెమ్మదిస్తాయి . రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరగకుండా నిరోధిస్తాయి. అయితే, డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయను తినేటప్పుడు భాగం నియంత్రణను పాటించాలి. రక్తంలో చక్కెర స్థాయిలను పర్యవేక్షించాలి.






# రెబల్ ర్యాంపేజ్.. ఫ్యాన్స్ కి పూనకాలు తెప్పిస్తున్న గీత ఆర్ట్స్ వీడియో..!




: రెబల్ స్టార్ ప్రభాస్ బర్త్ డే ఈరోజు.. ఈశ్వర్ సినిమా నుంచి రాబోతున్న కల్కి 2898 ంఆ వరకు ప్రభాస్ సినిమాల గ్రాఫ్ ఎలా ఉందో తెలిసిందే. ముఖ్యంగా రెబల్ స్టార్ నట వారసత్వాన్ని కొనసాగిస్తూ ఫ్యాన్స్ కి మాస్ ఫీస్ట్ అందిస్తూ వస్తున్నాడు రెబల్ స్టార్. వర్షం సినిమా నుంచి తన సక్సెస్ క్రేజ్ పెంచుకుంటూ వచ్చిన ప్రభాస్ మధ్యలో కొన్ని మిస్ ఫైర్ అవుతున్నా సరే ఫ్యాన్స్ కి కావాల్సినంత మాస్ స్టఫ్ అందిస్తూ స్టార్ మేనియా కొనసాగించాడు. రాజమౌళి ఛత్రపతితో ప్రభాస్.. రాజమౌళితో తీసిన ఛత్రపతి ప్రభాస్ కి మాస్ ఇమేజ్ ని డబుల్ చేయగా ఇక బాహుబలి తర్వాత అతన్ని పాన్ ఇండియా స్టార్ ని చేసింది. స్టార్ హీరో అయిన ప్రభాస్ నేషనల్ లెవెల్ లో బిజీయెస్ట్ యాక్టర్ గా కూడా సూపర్ ఫాలోయింగ్ ఏర్పరచుకున్నాడు. ఐతే ఎంత క్రేజ్ ఉన్నా కూడా ప్రభాస్ మాత్రం అందరికీ డార్లింగ్ లానే అనిపిస్తాడు. ఎందుకంటే చాలా మృదు స్వభావి.. మంచితనము.. జీతో పర్సెంట్ నెగిటివిటీ ఉన్న హీరో ప్రభాస్ అని అంటుంటారు.అందుకే ప్రభాస్ బర్త్ డేకి ఆయనతో పనిచేసిన దర్శక నిర్మాతలు అందరు స్పెషల్ విషెస్ అందించారు. ఇక ఈ క్రమంలోనే ప్రత్యేకంగా గీతా ఆర్ట్స్ నుంచి ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా ఒక వీడియో రిలీజ్ చేశారు. ప్రభాస్ మా ర్యాంపేజ్ ఎలా ఉంది అనేది చూపిస్తూ ప్రభాస్ అన్ని సినిమాల్లో అతని ఎలివేషన్స్, డైలాగ్ డెలివరీ, అతని గురించి ప్రముఖులు మాట్లాడిన క్లిప్స్ అన్నీ కలిపి రెబల్ స్టార్ ఫ్యాన్స్ కి పూనకాలు తెప్పించేలా ఈ వీడియో ఉంది.రెబల్ స్టార్ ఫ్యాన్స్ అయితే పిచ్చెక్కిపోతున్నారు. గీతా ఆర్ట్స్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఈ వీడియో చూసి రెబల్ స్టార్ ఫ్యాన్స్ అయితే పిచ్చెక్కిపోతున్నారు. ఈ రేంజ్ ఎలివేషన్స్ ఇంకా ఎడిటింగ్ నెక్స్ట్ లెవెల్ లో ఉందని అంటున్నారు. రెబల్ స్టార్ మీద గీతా ఆర్ట్స్ చూపించిన ఈ ప్రేమను ఫ్యాన్స్ అంతా ఫీస్ట్ చేసుకుంటున్నారు. గీతా ఆర్ట్స్ లో ఇప్పటివరకు ప్రభాస్ ఒక సినిమా కూడా చేయలేదు. ఐతే ఈ రేంజ్ ఎలివేషన్స్ చూస్తుంటే గీతా ఆర్ట్స్ లో ప్రభాస్ సినిమా పడితే మాత్రం నెక్స్ట్ లెవెల్ అనేస్తున్నారు. ఏది ఏమైనా గీతా ఆర్ట్స్ సోషల్ మీడియాలో ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా రిలీజ్ చేసిన వీడియో మాత్రం మైండ్ బ్లాక్ అయ్యేలా ఉంది. రెబల్ ఫ్యాన్స్ కాదు సగటు సినీ ప్రేక్షకుడు కూడా సర్ ప్రైజ్ అయ్యేలా ఈ వీడియో ఎడిటింగ్ ఉంది. సో ప్రభాస్ ఫ్యాన్స్ ఆమాత్రం ఎగ్జైట్ అవ్వడంలో తప్పులేదు.



# పెళ్లి తర్వాత తొలిసారి భార్యతో దర్శనమిచ్చిన అక్కినేని అఖిల్.. క్యూట్ జోడీ!



అక్కినేని అఖిల్ - జైనాబ్ రవ్జీలు ఈ ఏడాది పెళ్లి చేసుకున్న సంగతి మనకు తెలిసిందే.. వీరి పెళ్లి ఈ ఏడాది జూన్ 6న నాగార్జున ఇంట్లో కొద్ది మంది సన్నిహితుల మధ్య జరిగింది. పెళ్లి సింపుల్ గా సన్నిహితుల మధ్య చేసుకున్నప్పటికీ రిసెప్షన్ ని మాత్రం గ్రాండ్ గా అరేంజ్ చేశారు.. అయితే పెళ్లయ్యాక జైనాబ్ - అఖిల్ లకు ఈ ఏడాది మొదటి దీపావళి కాబట్టి వీరు ఈ మొదటి దీపావళిని గ్రాండ్ గా సెలబ్రేట్ చేసుకున్నారు.అయితే తాజాగా జైనాబ్ తన ఇంస్టాగ్రామ్ ఖాతాలో భర్తతో కలిసి దిగిన ఒక ఫోటోని సోషల్ మీడియా అభిమానులతో పంచుకుంది.. ఇద్దరూ సంప్రదాయమైన దుస్తులు ధరించి దివాళీని సెలబ్రేట్ చేసుకున్నారు. ప్రస్తుతం భర్తతో కలిసి జైనాబ్ దిగిన ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. ఈ ఫోటోలలో అక్కినేని అఖిల్ నేవీ బ్లూ కలర్ కుర్తా వేసుకోగా.. జైనాబ్ స్లీవ్ లెస్ బ్లౌజ్ తో శారీలో మెరిసింది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారడంతో పాటు కొత్తజంటకి చాలామంది దివాళీ విషెస్ చెబుతూ చిలకా గోరింకల్లా మీ జంట అద్భుతంగా ఉంది అంటూ పలువురు నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. జైనాబ్ తన భర్తతో దిగిన ఫోటోను షేర్ చేయడమే కాకుండా "మీ అందరికీ దీపావళి శుభాకాంక్షలు.. ఈ సంవత్సరం ఆరోగ్యం,శాంతి, శ్రేయస్సు తో ఉండాలని కోరుకుంటున్నాను" అంటూ క్యాప్షన్ కూడా పెట్టింది. ప్రస్తుతం జైనాబ్ పెట్టిన ఈ పోస్ట్ ఇన్స్టా లో వైరల్ గా మారింది. ఇక అక్కినేని ఫ్యామిలీలోకి కోడళ్లుగా అడుగుపెట్టిన శోభిత ధూళిపాళ్ల, జైనాబ్ ల గురించి రీసెంట్ గానే అక్కినేని అమల ఇంట్రెస్టింగ్ కామెంట్లు చేసింది.నా కోడళ్లు ఇద్దరు బంగారం అన్నట్లుగా అమల వారిని పొగుడుతూ మాట్లాడింది.. అక్కినేని అఖిల్ గురించి చూసుకుంటే.. మొదట అక్కినేని అఖిల్ శ్రియా భూపాల్ ని ప్రేమించి ఎంగేజ్మెంట్ కూడా చేసుకున్నారు. వీరిద్దరి ఎంగేజ్మెంట్ చాలా గ్రాండ్ గా జరిగింది. కానీ ఆ తర్వాత పెళ్లి సమయం వచ్చే లోపే వీరి మధ్య విభేదాలు వచ్చి ఇద్దరు ఎంగేజ్మెంట్ బ్రేక్ చేసుకున్నారు. అలా పెళ్లి పీటలకు వెళ్లిన వీరి బంధం మధ్యలోనే చెడిపోయింది. శ్రియా భూపాల్ తో ఎంగేజ్మెంట్ బ్రేక్ చేసుకున్నాక అక్కినేని అఖిల్.. జైనాబ్ తో ప్రేమలో పడ్డారని,చాలా సంవత్సరాల నుండి వీరిద్దరి మధ్య ప్రేమాయణం కొనసాగుతుందని ఆ మధ్య వార్తలు వినిపించాయి.అలా వీరి ప్రేమను ఇంట్లో వాళ్ళు కూడా ఒప్పుకోవడంతో ఈ ఏడాది వీళ్ళ పెళ్లి ఘనంగా జరిగింది. జైనాబ్ తండ్రి జుల్ఫీ రావ్జీ తో నాగార్జునకి చాలా సంవత్సరాల నుండి సాన్నిహిత్యం ఉందట. అలా వీరి పెళ్లికి పెద్దలు కూడా ఒప్పుకోవడంతో అఖిల్ జైనాబ్ లు పెళ్లి బంధంతో ఒక్కటయ్యారు. ఇక అఖిల్ సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం ఈ హీరో లెనిన్ అనే మూవీతో మన ముందుకు రాబోతున్నారు.

# మెగా ఫ్యామిలీలో 'డబుల్' గుడ్ న్యూస్

పండగంటేనే సంబరాలు, సంతోషాలు. అందులోనూ మెగా ఫ్యామిలీలో పండగ వేడుకలు ఎప్పుడూ ఒక రేంజ్‌లో ఉంటాయి. ఈ దీపావళి కూడా వారి ఇంట్లో ఘనంగా జరిగింది. అయితే, ఈసారి వేడుకలకు సంబంధించిన ఒక వీడియో, ఒక క్యాప్షన్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. మెగా కోడలు ఉపాసన కామినేని కొణిదెల షేర్ చేసిన ఒక పోస్ట్, ఫ్యాన్స్‌లో కొత్త ఊహాగానాలను రేకెత్తిస్తోంది. ఉపాసన తన సోషల్ మీడియాలో దీపావళి వేడుకలకు సంబంధించిన ఒక అందమైన వీడియోను పంచుకున్నారు. అందులో మెగా ఫ్యామిలీ సభ్యులు, బంధువులు అందరూ పండగ వాతావరణంలో ఎంతో ఆనందంగా కనిపించారు. చిరంజీవి, సురేఖ, చరణ్, ఇతర కుటుంబ సభ్యులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. వీడియోలో ఉపాసనకు పెద్దలు ఆశీర్వాదాలు అందిస్తున్నట్లు, బహుమతులు ఇస్తున్నట్లు కనిపించింది. అంతా బాగానే ఉంది కానీ, దీనికి ఆమె ఇచ్చిన క్యాప్షనే ఇప్పుడు అసలు చర్చకు దారితీసింది. "ఈ దీపావళి.. డబుల్ సెలబ్రేషన్, డబుల్ లవ్, డబుల్ బ్లెస్సింగ్స్‌తో నిండిపోయింది" అని ఉపాసన పోస్ట్ చేశారు. ఈ "డబుల్" అనే పదం, వీడియోలోని కొన్ని దృశ్యాలు చూసిన ఫ్యాన్స్, నెటిజన్లు ఇప్పుడు ఒక గుడ్ న్యూస్ రాబోతోందంటూ కామెంట్లు పెడుతున్నారు. మెగా ఫ్యామిలీలోకి మరో వారసుడు/వారసురాలు రాబోతున్నారా? అనే ఆసక్తి అందరిలోనూ మొదలైంది. ం రామ్ చరణ్, ఉపాసన దంపతులకు ఇప్పటికే 'క్లీంకార కొణిదెల' అనే ముద్దుల కుమార్తె ఉంది. ఇప్పుడు ఉపాసన రెండోసారి తల్లి కాబోతున్నారని, అందుకే ఈ "డబుల్ సెలబ్రేషన్" అని ఆమె హింట్ ఇచ్చారని ఫ్యాన్స్ బలంగా నమ్ముతున్నారు. వీడియోలో పెద్దలు ఆమెకు ప్రత్యేకంగా ఆశీస్సులు ఇవ్వడం కూడా ఈ వాదనకు బలం చేకూరుస్తోంది. ఈ పోస్ట్ కింద కామెంట్ సెక్షన్‌లో విషెస్ తో ఫ్యాన్స్ మరింత వైరల్ చేస్తున్నారు. "కంగ్రాచ్యులేషన్స్ అన్నా వదిన", "గుడ్ న్యూస్ చెప్పినందుకు థాంక్స్" అంటూ ఫ్యాన్స్ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. చాలామంది ఇది పక్కా గుడ్ న్యూస్ అని ఫిక్స్ అయిపోయి, మెగా ఫ్యామిలీకి శుభాకాంక్షలు తెలుపుతున్నారు.




# ఓవర్సీస్ లో కె-ర్యాంప్.. నిర్మాత రాజేష్ ప్లాన్ సూపర్ సక్సెస్!

: టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం రీసెంట్ గా కె- ర్యాంప్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. రొమాంటిక్ యాక్షన్ ఎంటర్టైనర్ గా రూపొందిన ఆ సినిమాను యంగ్ డైరెక్టర్ జైన్స్ నాని దర్శకత్వం వహించారు. రాజేష్ దండా, బాలాజీ గుత్తా, శివాజీ బొమ్మక్ సంయుక్తంగా రూపొందించారు. దీపావళి కానుకగా అక్టోబర్ 18వ తేదీన ప్రపంచవ్యాప్తంగా సినిమాను విడుదల చేశారు. భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన కె- ర్యాంప్.. క్రిటిక్స్ నుంచి మిక్స్ డ్ టాక్ అందుకుంది. కానీ మంచి వసూళ్లను రాబడుతోంది. తొలి రోజు రూ.4.5 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించింది. కిరణ్ కెరీర్ లో హైయెస్ట్ ఓపెనింగ్స్ సాధించిన మూవీగా నిలిచింది. అయితే మొదట్లో కాస్త డౌన్ అయిన కె- ర్యాంప్ మూవీ.. ఆ తర్వాత మెల్లగా పుంజుకుందనే చెప్పాలి. వరల్డ్ వైడ్ గా కూడా సాలిడ్ కలెక్షన్స్ సాధిస్తోంది. ఓవర్సీస్ లోనూ మంచి వసూళ్లను రాబడుతోంది. మంగళవారం వరకు వి208ఐ అంటే దాదాపు రూ.1.83 కోట్లకు పైగా కలెక్ట్ చేసినట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఈ విషయం నెట్టింట వైరల్ గా మారింది. నిజానికి.. కె- ర్యాంప్ మూవీని నార్త్ అమెరికాలో నిర్మాత రాజేష్ దండానే రిలీజ్ చేశారు. ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ప్రత్యంగిరా సినిమాస్ ద్వారా సొంతంగా విడుదల చేశారు. సినిమాపై ఏర్పడిన బజ్.. కిరణ్ మూవీకి ఉన్న క్రేజ్ దృష్ట్యా.. పలువురు విదేశీ పంపిణీదారులు థియేట్రికల్ రైట్స్ కోసం పోటీ పడ్డారు. వాటి కోసం గరిష్టంగా రూ.50 లక్షలు ఆఫర్ కూడా చేశారు. కానీ మేకర్స్ మాత్రం ఓవర్సీస్ రైట్స్ ను విక్రయించలేదు. రాజేష్ దండా తన సినిమాపై నమ్మకంతో సొంతంగా విడుదల చేశారు. అయితే ఒకవేళ రూ.50 లక్షలకు రైట్స్ అమ్మి ఉంటే.. బ్రేక్ ఈవెన్ పాయింట్ దాదాపు రూ.కోటి వరకు ఫిక్స్ అవుతుంది. ఇప్పుడు ఆ మార్క్.. కె- ర్యాంప్ ఎప్పుడో దాటేసింది. త్వరలో వి300ఐ మార్క్ కు చేరవవుతుందని అంచనా ఉన్నాయి.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**